# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 132 పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 18 - మే - 2025


### మంత్రి జై శంకర్‌పై రాహుల్ ఆరోపణలు..

## తోసిపుచ్చిన పీఐబీ



- పాక్ సైన్యంపై దాడిచేయడం లేదు" అని చెప్పున్నట్లుగా ఉంది.
- జై శంకర్.. "మేం ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడి చేస్తున్నాం..
- భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాజకీయ చర్చను మరింత రగిలించింది.

హైదరాబాద్ : కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకునే ముందు పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వం సమాచారం ఇవ్వడం నేరం అని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్‌లో

### కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే

# మా ప్రభుత్వ లక్ష్యం

- దేశానికి మహిళలు ఆదర్శం.. మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించిన ఘనత కాంగ్రెస్ ది అన్నారు.
- 1971లో పాకిస్థాన్ తో యుద్ధం జరిగినపుడు ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని..
- ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించాం..
- మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నాం..




వివరాలు 2లో..

ఇండియా చైనా యుద్ధం జరిగినపుడు, 1971లో పాకిస్థాన్ తో యుద్ధం జరిగినపుడు ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని.. దేశాన్ని గెలిపించిన శక్తి.. మహిళా శక్తి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వియ్ హబ్ విమెన్? యాక్సిలరేషన్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదన్నారు. దేశానికి మహిళలు ఆదర్శం.. మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించిన ఘనత కాంగ్రెస్ ది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు సోనియమ్మ నజరానా అందించారన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ

### వారిని ఇబ్బందులు పెట్టొద్దు..

## అధికారులకు మంత్రి సీతక్క క్లాస్



- పేద ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని మంత్రి సీతక్క సూచించారు.
- ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క

హైదరాబాద్ : దుబ్బగూడెం, కొండపర్తి వంటి గ్రామాలకు రహదారులు లేకపోవడం వల్ల కనీసం అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేదని మంత్రి సీతక్క చెప్పారు. అందుకే నిబంధనల పేద ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రజా ప్రభుత్వ నిధులు మంజూరు

### టీడీపీ మహానాడు.. మంత్రి నారా

## లోకేష్‌కు కీలక బాధ్యతలు?



- ఎన్నికలకు ముందు ఏపీలో యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లిన నారా లోకేష్..
- అధికారంలోకి వచ్చాక అన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చి యువతలో విశేష ఆదరణను పొందారు.
- ఎన్నికలకు ముందు ఏపీలో యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లిన నారా లోకేష్..

అమరావతి : చరిత్రలో నిలిచిపోయేలా కడపలో టీడీపీ మహానాడు నిర్వహించాలని అధిష్ఠానం తీర్మానించింది. సీమలో టీడీపీ మహానాడు నిర్వహించనుండటం ఆ ప్రాంతంలో ఉన్న తెలుగు తమ్ముళ్లలో నూతన ఉత్సాహాన్ని నింపింది.

### ప్రతీనెల 3వ శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలని

# సీఎం చంద్రబాబు పిలుపు

**రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించాలని ప్రజలకు సూచించారు.**

- ప్రతినెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని చంద్రబాబు కోరారు..
- స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ మేరకు ప్రజలతో ప్రమాణం చేయించారు.
- రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించండని ఈ సందర్భంగా చంద్రబాబు రాష్ట్రప్రజలకు పిలుపునిచ్చారు.
- "ప్రపంచంలో ఏదీ వేస్ట్ కాదు. ప్రతి ఒక్కటీ విలువైనది.
- "నాకు ఎన్ని కష్టాలు వచ్చినా భరిస్తా.. కానీ ప్రజలకు కష్టాలు రానివ్వను.




వివరాలు 2లో..

## సరిపోదా శనివారం.!

అమరావతి : రైతన్నలకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. కేంద్రం ఇచ్చే కిసాన్ సొమ్ములకు సరిసమానంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తామన్నారు. కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ క్యాంప్ రైతుబజార్‌కు సీఎం వెళ్ళారు. అక్కడ రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించండని ఈ సందర్భంగా చంద్రబాబు రాష్ట్రప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతినెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని కోరారు. కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న చంద్రబాబు..

### ఆగస్టు 15 నుంచి మహిళలకు

## ఉచిత బస్సు ప్రయాణం అమలు



- కర్నూలులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలకమైన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వెల్లడి

అమరావతి : ఎన్ని కష్టాలున్నా పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలగకుండా పాలన సాగిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలకమైన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రారంభిస్తామని ప్రకటించారు. రైతులను అన్ని విధాలా ఆదుకొని రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన: ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతినెలా మూడో శనివారం ఇళ్లు, కార్యాలయాలు, పరిసరాల్లోని దుమ్ము దులపాలన్నారు.

## ఏపీలో జగన్‌కు షర్మిల తరహాలోనే ఇక్కడ కేటీఆర్‌కు కవిత తయారయ్యారు..


- బీఆర్ఎస్‌లో నాలుగు స్తంభాలాట నడుస్తోందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు.
- పది మంది ఎమ్మెల్యేలు వెళ్లిపోతే బీఆర్ఎస్ ఎల్పీ చీలిపోతుందని తెలిపారు.
- మాజీ మంత్రి హరీశ్ రావు సహకారంతో బీఆర్ఎస్‌లో చీలిక రానుందని చెప్పారు.
- హరీశ్ రావు, కవితకు సహకరించేందుకు రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారని ఆరోపించారు.



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు షర్మిల తరహాలోనే ఇక్కడ కేటీఆర్‌కు కవిత తయారయ్యారని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. సొంత ఎజెండా పెట్టుకుని పని చేయకూడదని కేటీఆర్ చెప్పడం ఇందుకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం, స్పీకర్ సాయం కూడా ఇందుకు అవసరమని మహేశ్వర్ రెడ్డి అన్నారు. హరీశ్ రావు, కవితకు సహకరించేందుకు రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారని ఆరోపించారు. తండ్రి, కొడుకు, కూతురు, అల్లుడు మధ్య విభేదాలు ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. రజతోత్సవ సభలో కేటీఆర్‌దే పెత్తనమని.. కవిత, హరీశ్ రావుకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదని అన్నారు. హరీశ్, కవిత డమ్మీగా మిగిలారని చెప్పారు. మిగతా..2లో

## భారత్, పాకిస్తాన్‌లు చర్చలు పునఃప్రారంభించాలి: రష్యా


- "ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలపై భారత్ -పాక్ ప్రత్యక్ష శాంతి ఒప్పంద చర్చలు జరపాలని ఆశిస్తున్నాం.
- భారత్, పాక్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతించింది.
- పాకిస్థాన్‌తో చర్చలు ద్వైపాక్షికంగానే జరుగుతాయని, ఉగ్రవాదంపై మాత్రమే చర్చలుంటాయని స్పష్టం
- భారత్, పాక్ సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. మిగతా..2లో



### భారత్ దెబ్బ..

## కుప్పకూలిన టర్కీ

- పాక్ నుంచి దూసుకొచ్చిన దాదాపు 600 డ్రోన్లను సమర్థవంతంగా నేల కూల్చినట్లు భారత రక్షణశాఖ పేర్కొంది.
- టర్కీ ఉత్పత్తులను భారత్ లో బ్యాన్ చేయాలని పలు వ్యాపార సంఘాలు తీర్మానించాయి.
- టర్కీ బ్రాండ్లను సైతం నిషేధించాలంటూ దేశవ్యాప్తంగా ప్రచారం ఊపందుకుంది.



ఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ దాడులకు కౌంటర్ గా పాకిస్థాన్ భారత్ లోని కాశ్మీర్, పంజాబ్ సరిహద్దు ప్రాంతాలపై డ్రోన్లతో దాడి చేసింది. పాక్ నుంచి దూసుకొచ్చిన దాదాపు 600 డ్రోన్లను సమర్థవంతంగా నేల కూల్చినట్లు భారత రక్షణశాఖ పేర్కొంది. అయితే ఈ డ్రోన్లు టర్కీ దేశం.. పాకిస్థాన్ కు సరఫరా చేసింది. దీంతో టర్కీపై భారత్ లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే బాయికాట్ టర్కీ నినాదం దేశవ్యాప్తంగా ఊపందుకుంది. టర్కీ ఉత్పత్తులను భారత్ లో బ్యాన్ చేయాలని పలు వ్యాపార సంఘాలు తీర్మానించాయి. అంతేకాక పకడ్బందీగా అమలు చేశాయి. అటు భారత్ ఉత్పత్తులను కూడా టర్కీకు ఎగుమతి చేయకుండా నిలిపివేశాయి. ఈ క్రమంలో టర్కీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దీంతో బాయికాట్ టర్కీ ప్రారంభించిన రెండు రోజులకే టర్కీ ఆర్థిక వ్యవస్థ భారీగా పతనమైనట్లు వార్తలు వస్తున్నాయి. అంతేకాక మేకిన్ ఇండియా, ఏవియేషన్, మెట్రో రైలు.. తదితర రంగాల్లో టర్కీకి చెందిన పలు కంపెనీలు పనిచేస్తున్నాయి. ఇప్పుడు వీటన్నింటినీ రద్దు చేసేందుకు భారత్ సిద్ధమైంది. దీంతో టర్కీ తలపట్టుకుంది. పాకిస్థాన్ కు సాయం చేసి పెద్ద తప్పు చేశామని అనుకుంటోంది. అంతేకాక టర్కీ బ్రాండ్లను సైతం నిషేధించాలంటూ దేశవ్యాప్తంగా ప్రచారం ఊపందుకుంది. మిగతా..2లో

# భారత్ దెబ్బ.. కుప్పకూలిన టర్కీ

ఈ క్రమంలో టర్కీ తయారుచేసే వస్త్రాలను ప్రముఖ రిటైల్ సంస్థలు నిలిపివేశాయి. ఇది టర్కీ ఆర్థిక వ్యవస్థకు బిగ్ షాక్ అని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పాకిస్థాన్ కు సాయం చేసిన టర్కీకి మరో రూపంలోనూ తీవ్ర ఆర్థిక సంక్షోభం ఎదురైంది. ఆఖరికి టర్కీలో పెళ్లిళ్లు కూడా ఆగిపోయినట్లు సమాచారం. 2024లో టర్కీలో భారతీయ వివాహాల సంఖ్య 50 గా ఉంది. టర్కీలో భారతీయులు వివాహాలు అంగరంగ వైభవంగా చేసుకుంటారు. ఈ పెళ్లిళ్ల ద్వారా ఏటా టర్కీకి 140 మిలియన్ డాలర్ల ఆదాయం సమకూరుతోంది. అయితే ఇప్పుడు బాయికాట్ టర్కీ నినాదంతో అక్కడి వివాహాలు నిలిచిపోయాయి. దీంతో టర్కీకి మిలియన్ డాలర్లు లాస్ గా చెప్పవచ్చు. అంతేకాక టర్కీకి చెందిన సెల్ బీ అనే విమానయాన సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని భారత్ ఉపసంహరించుకుంది. దీంతో ఈ కంపెనీ షేరు విలువకు బాగానే దెబ్బ పడింది. భారతీయ విమానాశ్రయాల్లో సరకుల రవాణాతో పాటు ఇతర కార్గో సేవల్ని అందించిన ఈ సంస్థతో ఉన్న ఒప్పందాన్ని భారత్ తాజాగా రద్దు చేసుకుంది. ఈ సమయంలోనే అదానీ సంస్థ సైతం సెల్ బీతో తాను చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసింది. దీంతో.. ఈ సంస్థకు చెందిన షేర్లు తీవ్రంగా పడిపోయాయి.

## భారత్, పాకిస్థాన్‌లు చర్చలు

# పునఃప్రారంభించాలి: రష్యా

దిల్లీ: భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలపై ఇరుదేశాలు పరస్పర చర్చలు జరపాలని ఇప్పటికే అమెరికా , చైనాలు భారత్‌కు సూచించాయి. తాజాగా రష్యా సైతం ఇదే సలహాను ఇచ్చింది. "ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలపై భారత్ -పాక్ ప్రత్యక్ష శాంతి ఒప్పంద చర్చలు జరపాలని ఆశిస్తున్నాం. ఈ విషయంలో ఇరుదేశాలు పరస్పర విశ్వాసంతో ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాం" అని రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్-పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా స్పందిస్తూ..భారత్, పాక్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతించింది. భారత్, పాక్ సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. భారత ప్రధాని నరేంద్రమోదీ, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మార్గాన్ని ఎంచుకోవడాన్ని అభినందిస్తున్నామని వ్యాఖ్యానించింది. భారత్, పాక్ ప్రత్యక్ష చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియోలు కోరుకుంటున్నారని తెలిపింది.

### చర్చించుకుందాం.. పరిష్కరించుకుందాం

భారత్- పాక్ మధ్య ఉద్రిక్తతలు చెలరేగినప్పుడు తమ మద్దతు పాక్‌కే అని తెగేసి చెప్పిన చైనా..ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణను మాత్రం సమర్థిస్తున్నట్లు పేర్కొంది. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది. ఈ విషయంపై భారత్ స్పందిస్తూ..పాకిస్థాన్‌తో చర్చలు ద్వైపాక్షికంగానే జరుగుతాయని, ఉగ్రవాదంపై మాత్రమే చర్చలుంటాయని స్పష్టం చేసింది. మరో వైపు భారత్‌తో చర్చలకు పాక్ సంసిద్ధత వ్యక్తం చేసింది. శాంతి కోసం దీనిని ప్రతిపాదిస్తున్నామని, అయితే కశ్మీర్ అంశం కూడా చర్చల్లో చేర్చాలనేది తమ షరతు అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పారు.

## కోటి మంది మహిళలను

# కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం

విద్యార్థుల యునిఫార్మ్ కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా అందించామన్నారు. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం.. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలను చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నాం.. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్ ను కేటాయించాం.. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని మేం నమ్ముతున్నామన్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యుల సంఖ్యను కోటికి పెంచుకోవాలని కోరుతున్నా.. మీ రేవంతన్నగా మీకు ప్రోత్సాహం అందిస్తానన్నారు. దేశంలో 16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారు.. కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారు.. ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం అని కొనియాడారు. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించాం.. మీరు సమర్ధవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నాం.. మా ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధానం అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు

# ఉచిత బస్సు ప్రయాణం అమలు

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యాక్రమంలో భాగంగా కర్నూలులో పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. నగరంలోని ధనలక్ష్మీనగర్?లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఉద్యానవనం ఆవరణలో ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కను నాటారు. అనంతరం సీ-క్యాంపు రైతు బజార్?కు వెళ్లిన చంద్రబాబు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ప్రజావేదిక సభాస్థలిలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, డ్రోన్లు, ఇతర పరికరాల స్టాళ్లను పరిశీలించారు. నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు: రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ రైతుబజార్లను ఏర్పాటుచేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. కర్నూలులోని రైతుబజార్?ను 6 కోట్లతో రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రపంచం మెచ్చుకునే విధంగా విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ నెల 21 నుంచి నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చెత్తను సేకరించి ఎరువుగా మార్చే బాధ్యత డ్వాక్రా సంఘాలపై ఉందని సీఎం అన్నారు. రాష్ట్రంలో 75 కేంద్రాలను ఏర్పాటు చేసి తడి, పొడి చెత్తను రీ సైకిల్ చేస్తామన్నారు. పల్లె పుష్కరిణి ద్వారా చెరువులను శుభ్రం చేస్తామన్నారు. బంగారు కుటుంబాలకు సాయం చేసే మార్గదర్శులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్న చంద్రబాబు పీ-4లో భాగంగా ఆర్థిక చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చిన మార్గదర్శులతో ఆయన ముచ్చటించారు. మార్గదర్శులను శాలువ కప్పి సన్మానించారు.

## టీడీపీ మహానాడు..

# మంత్రి నారా లోకేష్‌కు కీలక బాధ్యతలు?

గతేడాది ఎలక్షన్ కోడ్ కారణంగా మహానాడు నిర్వహించడం సాధ్యం కాలేదు. ఈ ఏడాది మే 27,28,29 తేదీల్లో మహానాడును నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు పోలిట్ బ్యూరో సమావేశంలో చెప్పారు. కాగా.. ఎన్నికలకు ముందు ఏపీలో యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లిన నారా లోకేష్.. వారి సమస్యల్ని నేరుగా అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చాక అన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చి యువతలో విశేష ఆదరణను పొందారు.

### దేశంలోనే తొలిసారి.. అమరావతిలో ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్

ఇప్పుడు మహానాడులో నారా లోకేష్‌కు యువతకు సంబంధించిన కీలక బాధ్యతల్ని అప్పగించాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. యువతకు ప్రాధాన్యత ఇస్తూ, కొత్త తరం నాయకత్వాన్ని ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మహానాడులోనే మంత్రి లోకేష్ కు కీలక బాధ్యతలు అప్పగించాలని పార్టీ అధినాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, అండగా నిలబడే లోకేష్.. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకముందు నుంచే కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తూ.. 2014 ఎన్నికలకు ముందు నుంచి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యకర్తలెవరైనా సరే.. ప్రమాదంలో మరణించిన వెంటనే ఆర్థిక సహాయం అందేలా వారికి బీమా సౌకర్యాన్ని కల్పిస్తూ.. కార్యకర్తల మనిషిగా గుర్తింపు పొందారు లోకేష్. ఈ క్రమంలో ఆయనకు పార్టీ కార్యకలాపాలను చూసుకునే బాధ్యతలను అప్పగించాలన్న డిమాండ్ పెరిగింది. మూడు రోజులపాటు జరగనున్న మహానాడులో.. చివరి రోజున లోకేష్‌కు కీలక బాధ్యతలపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటన చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## మంత్రి జై శంకర్‌పై రాహుల్ ఆరోపణలు.. తోసిపుచ్చిన పీఐబీ



ఈ విషయాన్ని బహిరంగంగా అంగీకరించినట్లు చెప్తున్న ఒక వీడియోను షేర్ చేశారు. ఆ వీడియోలో జై శంకర్.. "మేం ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడి చేస్తున్నాం.. పాక్ సైన్యంపై దాడిచేయడం లేదు" అని చెప్తున్నట్లుగా ఉంది. రాహుల్ గాంధీ తన పోస్ట్‌లో, "ఈ చర్యకు అధికారం ఇచ్చింది ఎవరు? దీని వల్ల మన వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయింది?" అని ప్రశ్నించారు. అయితే, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. జై శంకర్ అటువంటి వ్యాఖ్యలు చేయలేదని, ఈ క్లెయిమ్‌లు తప్పుడు సమాచారంపై ఆధారపడినవని పీఐబీ స్పష్టం చేసింది. ఏప్రిల్ 22, 2025న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత సైన్యం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమైనట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ వివాదం భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాజకీయ చర్చను మరింత రగిలించింది.

## ప్రతీనెల 3వ శనివారం శుభ్రతపై

# దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు పిలుపు

మొదటి పేజి తరువాయి

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ మేరకు ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించాలని ప్రజలకు సూచించారు. ఉద్యోగులు కూడా ప్రతి మూడో శనివారం శుభ్రతపై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచం మెచ్చుకునేలా రాష్ట్రంలో యోగా కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు చంద్రబాబు చెప్పారు. కర్నూలులోని రైతుబజార్‌ను రూ.6 కోట్లు కేటాయించి ఆధునీకరిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. కర్నూలు ప్రజా వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంకా ఏం మాట్లాడారంటే.. "రాష్ట్రంలో 125 రైతు బజార్ లు ఉన్నాయి. కాలక్రమేణ దృష్టి పెట్టలేదు. వీటిని ఆదర్శ రైతు బజార్‌లుగా తయారు చేస్తాం. 175 నియోజకవర్గాల్లో 175 రైతు బజార్‌లు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర, ప్రజలకు సరసమైన ధరలకు కూరగాయలు అందిస్తాం. మూడో శనివారం ఎవరూ ఆఫీసుల్లో పని చేయొద్దు. ఆఫీసును శుభ్రం చేసి పచ్చని చెట్ల కింద విశ్రాంతి తీసుకోవాలి. వైజాగ్‌లో ప్రధాని మోడీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవంను ప్రపంచం మెచ్చేలా యోగా డే నిర్వహిస్తాం. సెల్ ఫోన్ ప్రభావం వల్ల పిల్లలు పెద్దలు అనారోగ్యానికి గురవుతున్నారు. యోగా వల్ల ఆరోగ్యంగా ఉంటారు." అని చంద్రబాబు అన్నారు "ప్రపంచంలో ఏదీ వేస్ట్ కాదు. ప్రతి ఒక్కటీ విలువైనది. తడి చెత్త, పొడి చెత్త కాన్సెప్ట్ ను తీసుకొచ్చి పవర్ గ్రిడ్ కు శ్రీకారం చుట్టాను. ప్రస్తుతం ఇవి రెండు ఉన్నాయి. గత ప్రభుత్వం 84 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసింది. మంత్రి నారాయణకు అక్టోబర్ రెండో తేదీ నాటికి ఆ చెత్తను తొలగించాలని ఆదేశించా. ఇప్పటి వరకూ రోడ్లపై 54 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారు. మెప్మా డ్వాక్రా సంఘాలను సమన్వయం చేస్తా. సుధారాణి అనే మహిళ మిద్దె తోటలపై ప్రపంచ వ్యాప్తంగా విప్లవం తీసుకొచ్చారు. డ్వాక్రా సంఘాల ద్వారా ప్రపంచానికి ఆడ బిడ్డల శక్తి ఏమిటో తెలియజేశాం. చెత్త నుంచి కంపోస్టు ఎరువులను తయారు చేసి రైతులకు సప్లై చేసే బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తున్నా." అని చంద్రబాబు తెలిపారు. "జపాన్ లో రోడ్లపై ఎక్కడ చెత్త కనపడదు. రోడ్లపై ఉన్న పేపర్లను ఇంటికి తీసుకెళ్లి డస్ట్ బిన్ లో వేయడం సామాజిక బాధ్యత. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా చెరువులు శుభ్రం చేసి చెరువు చుట్టూ పచ్చదనం ఉండేలా చూస్తాం. అనంతపురం జిల్లాలో ఓడిఎఫ్ గ్రామాలు సక్సెస్ అయింది. దేశంలోనే ఎక్కడా లేనిది మన రాష్ట్రంలో త్వరలో పేదల సేవలో అనే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నా. త్వరలోనే దీపం పథకం లబ్ధిదారులకు డబ్బులు అకౌంట్‌లలో జమ చేస్తాం. డిఎస్సీ ద్వారా 16500 ఉద్యోగాలు స్కూల్‌లు ఓపెన్ చేసే లోపు పూర్తి చేస్తాం.




ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ పాఠశాలలు తెరిచే లోగా తల్లికి వందనం ఇస్తాం. అని చంద్రబాబు చెప్పారు. "నాకు ఎన్ని కష్టాలు వచ్చినా భరిస్తా.. కానీ ప్రజలకు కష్టాలు రానివ్వను. కేంద్రం రైతులకు ఇచ్చే అమౌంట్కు సమానంగా మూడు విడతల్లో రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తాం. ఆగస్టు 15న ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. నేను రాయలసీమ బిడ్డనే. రాయలసీమను రతనాల సీమ చేయడమే నా లక్ష్యం. రాయలసీమలో ఒకప్పుడు ఫ్యాక్షన్ సంస్కృతి ఉండేది. దానిని కూకటి వేళ్లతో పెకిలించా. దీనివల్ల అభివృద్ధికి అవకాశం ఏర్పడింది. రాయలసీమ నాలుగు జిల్లాల్లో నాలుగు ఏయిర్ పోర్టులు ఉన్నాయి. దేశంలో ఎక్కడా నాలుగు జిల్లాల్లో నాలుగు ఏయిర్ పోర్టులు లేవు. త్వరలోనే ఓర్వకల్లు మండలం లోని గ్రీన్ ఎనర్జీ సంస్థ నుంచి దేశ వ్యాప్తంగా కరెంటు సరఫరా కానుంది. మండు వేసవిలో కూడా రాయలసీమ చెరువుల్లో నీరు నిండుగా ఉంది. ఇది నా చొరవ. పోలవరం - బనకచర్ల అనుసంధానం గేమ్ చేంజర్ కానుంది. దీని ద్వారా రాయలసీమ లోని ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీళ్లు, రైల్వే ట్రాక్ తీసుకొచ్చే బాధ్యత నాది. కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 16 వార్డుల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం." అని చంద్రబాబు వెల్లడించారు.

## వారిని ఇబ్బందులు పెట్టొద్దు..

# అధికారులకు మంత్రి సీతక్క క్లాస్

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇవాళ(శనివారం) తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ములుగు నియోజకవర్గానికి సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్ పనులు, పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీఎఫ్ డాక్టర్ జి.అపర్ణ, ములుగు, మహబూబాబాద్ డీఎఫ్ఓలు, ఐటీడీఏ ఇంజనీర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. అటవీ చట్టాలు, అభయారణ్య చట్టాలకు లోబడి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గుడులు, బడులు, ఆస్పత్రులు, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్వోఎఫ్ఆర్ చట్టం అడ్డుకాదని మంత్రి సీతక్క గుర్తు చేశారు. అందుకే అటవీ అభయారణ్య చట్టాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ఏరియాల్లో దేవాదుల వంటి ప్రాజెక్టులు నిర్మించినప్పుడు, తరతరాలుగా అడవుల్లో నివసిస్తున్న ప్రజల అవసరం మేరకు రోడ్లు నిర్మించడంలో అభ్యంతరాలు ఎందుకని అటవీ శాఖ అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. దుబ్బగూడం, కొండపర్తి వంటి గ్రామాలకు రహదారులు లేకపోవడం వల్ల కనీసం అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేదని మంత్రి సీతక్క చెప్పారు. అందుకే నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని మంత్రి సీతక్క గుర్తు చేశారు. అటవీశాఖ అధికారులు,



రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, ఐటీడీఏ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని కనీస రహదారి సదుపాయాలు కల్పించాలని మంత్రి సీతక్క సూచించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో కనీస రహదారుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు కల్పించబోమని అటవీ అధికారులు చెప్పారు. అటవీ, అభయారణ్య చట్టాలు నిబంధనలకు అనుగుణంగా రోడ్లు, కల్వర్టులు, లోకాజ్ వేల నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గం చూస్తామని పీసీసీఎఫ్, అటవీ శాఖ అధికారులు, డీఎఫ్ఓలు హామీ ఇచ్చారు. తారు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి అటవీ అభయారణ్య చట్టాలు అంగీకరించని పక్షంలో పటిష్టంగా ఉండేలా గ్రావెల్, మట్టి రోడ్ల నిర్మాణాలను చేపడతామని అటవీశాఖ అధికారులు చెప్పారు. ములుగు నియోజకవర్గ ఏజెన్సీలో పెండింగ్ పనుల జాబితాను అటవీ శాఖ అధికారులకు అందించి.. ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ విభాగంతో చర్చించి పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

## ఏపీలో జగన్‌కు షర్మిల తరహాలోనే

# ఇక్కడ కేటీఆర్‌కు కవిత తయారయ్యారు..

మొదటి పేజి తరువాయి

పలు కారణాలతో కేసీఆర్ క్రియాశీలకంగా ఉండటం లేదని తెలిపారు. సభలో కూడా అంత యాక్టివ్‌గా లేరని అన్నారు. తన తరువాత బీఆర్ఎస్ చీఫ్ కేటీఆర్ అని పరోక్షంగా ఇండికేషన్ ఇచ్చారని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. డీఫాల్ట్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నారని, కేసీఆర్ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని వ్యాఖ్యానించారు. సభలో తండ్రీకొడుకులు కీలకంగా వ్యవహరించారని, కవిత, హరీశ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. కవిత ఒంటరి అయ్యారని, ఆదిపత్య పోరు తారస్థాయికి చేరిందని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. మహిళా సమానత, సామాజిక తెలంగాణ సాధన అంశంలో బీఆర్ఎస్ విఫలమైందని కవిత అన్న వ్యాఖ్యలు వ్యూహాత్మకమేనని అన్నారు. పదవులు, ఆస్తులు అన్ని కేటీఆర్‌కేనా అంటే లేఖాస్త్రంలో కవిత తిరుగుబాటు చేశారని తెలిపారు. కవిత కేసీఆర్ పదేళ్ల పాలనపై విమర్శలు చేస్తున్నారని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ కు రాసిన లేఖ త్వరలోనే బయటపెట్టే అవకాశం ఉందని అన్నారు. కేటీఆర్‌కే అన్ని ఇస్తుండటంతో కవిత తిరుగుబాటు జెండా ఎగురవేశారని చెప్పారు. తనను రాజకీయంగా అణిచి వేసేందుకు కేటీఆర్ కుట్ర చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారని తెలిపారు. మేడే రోజున తండ్రి పాలనా వైఫల్యాలు ఎండగట్టారని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. తనను రెచ్చగొడితే మరింత రెచ్చిపోతానని చెప్పడం ఆమెలోని ఆవేదన బయటపడిందని అన్నారు. బీఆర్ఎస్‌లో ఒకే పవర్ సెంటర్ ఉండాలని కేటీఆర్ అభిమతమని అన్నారు. బీఆర్ఎస్ పై విమర్శలు చేసిన వెంటనే హరీశ్ రావు మీడియా సమావేశం పెట్టడం వెనక కేసీఆర్ హస్తం ఉందని చెప్పారు. పార్టీ అధ్యక్షుడు కేటీఆర్ అయితే ఎల్పీ నేత అవకాశం తనకు ఇవ్వాలని హరీశ్ రావు కండీషన్ పెట్టారని మహేశ్వర్ రెడ్డి అన్నారు. పదిమందిని తీసుకుని వేస్తే ఎల్పీ నేత అవకాశం ఇస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆరోపించారు. అందుకే హరీశ్ రావు దగ్గరికి కేటీఆర్ వచ్చి చర్చించారని అన్నారు. ఎల్పీతో పాటు అధ్యక్షుడిగా కూడా తానే ఉంటానని కేటీఆర్ చెప్పారని తెలిపారు. హరీశ్ రావు ఆలోచనలు మారిపోయాయని అన్నారు. ముందు వెళ్లిన పది మందికి తోడు మరో పదిమందిని తీసుకుని వస్తే ఎల్పీ నేత చేస్తానని హరీశ్‌కి రేవంత్ రెడ్డి చెప్పారని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఇదే జరిగితే కొంప మునుగుతుందని కేటీఆర్ భయపడ్డారని అన్నారు. హరీశ్ వెంట 13 మంది, కవితతో నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్‌ను వీడిన పది మందిని కలుపుకుంటే మొత్తం 27 మంది అవుతారని, ఎల్పీ నేతను చేయడానికి సహకరిస్తానని హరీశ్‌తో సీఎం అన్నారని ఆరోపించారు.



# బీపీ తగ్గించుకుందాం!

ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు పది లక్షల మరణాలకు అధిక రక్తపోటే ప్రధాన కారణమవుతోంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ విషాదాన్ని నియంత్రించడం సాధ్యమే. దీనిపై అందరికీ అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 17న అధిక రక్తపోటుపై అవగాహన దినోత్సవం నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు పది లక్షల మరణాలకు అధిక రక్తపోటే ప్రధాన కారణమవుతోంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ విషాదాన్ని నియంత్రించడం సాధ్యమే. దీనిపై అందరికీ అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 17న అధిక రక్తపోటుపై అవగాహన దినోత్సవం నిర్వహిస్తోంది. 'మీ రక్తపోటును కచ్చితంగా కొలవండి, నియంత్రించండి, ఎక్కువకాలం జీవించండి' అంటూ ఆ సంస్థ పిలుపిస్తోంది. అసాంక్రమిక వ్యాధులు విజృంభిస్తుండటం వల్ల చాలామంది శాశ్వత వైకల్యానికీ, అకాల మరణానికీ గురవుతున్నారు. చాపకింద నీరులా ప్రపంచాన్ని చుట్టుముడుతున్న ఈ సమస్య యావత్ మానవాళికి పెను సవాలు విసురుతోంది. ఒకప్పుడు అతిసార, నిమోనియా వంటి రుగ్మతలే ఎక్కువ. వాటిపై విజయం సాధించేలోపే అసాంక్రమిక వ్యాధులు విపత్తులా ముంచుకొచ్చాయి. 2030 నాటికల్లా హృద్రోగాలు, క్యాన్సర్లు, మధుమేహం, అధిక రక్తపోటు, శ్వాసకోశ సమస్యల వల్ల కలిగే మరణాలను మూడో వంతుకు తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) నిర్దేశించింది. పొగాకు వినియోగాన్ని 30శాతం, మద్యపానాన్ని 20శాతం, ఉప్పు వాడకాన్ని 10శాతం మేర తగ్గించాలంటూ ప్రభుత్వాలకు సూచిస్తోంది. ప్రజలంతా వ్యాయామం, శారీరక శ్రమను అలవాటు చేసుకోవాలనీ హితవు పలుకుతోంది. ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహించడంతో పాటు అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయ సమస్యలను 25శాతం మేర తగ్గించే చర్యలు చేపట్టాలని డబ్ల్యూహెచ్‌వో పదేపదే చెబుతోంది. అందుకు అవసరమయ్యే ప్రాథమిక పరికరాలను, జనరిక్ మందులను ఉచితంగా లేదా సరసమైన ధరలకు అందరికీ అందుబాటులో ఉంచాలని సభ్యదేశాలకు దిశా నిర్దేశం చేస్తోంది.

కొందరిలోనే నియంత్రణ

ప్రపంచంలో ఏటా లక్షల మందిని పొట్టనపెట్టుకుంటున్న అధిక రక్తపోటు- ఎన్నో యుద్ధాలకన్నా ప్రమాదకరమైనది. గత మూడు దశాబ్దాలలో హైబీపీ బాధితుల సంఖ్య 65కోట్ల నుంచి 130 కోట్లకు పెరిగింది. జీవనశైలి గాడి తప్పడం, జీవక్రియలు సరిగా లేకపోవడం, ప్రవర్తనా లోపాలు, పర్యావరణ సమస్యలు ఇందుకు కారణమవుతున్నాయి. డబ్ల్యూహెచ్‌వో-2023 నివేదిక ప్రకారం, 30-79 ఏళ్ల వయస్కుల్లో అధిక రక్తపోటు బాధితులు 31శాతం మంది ఉన్నారు. అయితే, వారిలో కేవలం నలభై శాతం మందిలోనే వ్యాధిని నిర్ధారించగా, ముప్పై శాతం మందే చికిత్స తీసుకుంటున్నారు. చివరికి కేవలం పదిహేను శాతం మందిలోనే రక్తపోటు 140/90 కన్నా తక్కువగా ఉంటోంది. ఈ నియంత్రణ రేటుని కనీసం యాభై శాతానికి పెంచాలంటే మరో ఆరు కోట్ల మందికి సమర్థ చికిత్సలు అవసరమవుతాయి. ఈ లెక్క తప్పకూడదంటే రక్తపోటును కచ్చితంగా నిర్ధారించే బీపీ యంత్రాలను సమకూర్చాలి. ఫలితాన్ని డెసిమల్‌కు మార్చే రౌండప్ పద్ధతిని అనుసరించాలి. 4-5 పాయింట్లు ఎక్కువ ఉంటే ఫర్వాలేదనే ఉదాసీనత ఎంతమాత్రం పనికిరాదు. డబ్ల్యూహెచ్‌వో పిలుపునకు ముందుగానే స్పందించిన ఇండియా- 2017లో భారతీయ అధిక రక్తపోటు నియంత్రణ కార్యక్రమాన్ని(ఐహెచ్‌సీఐని) దశలవారీగా తీసుకొచ్చింది. అయిదు రాష్ట్రాల్లోని 26 జిల్లాల్లో ప్రారంభించిన ఈ కార్యక్రమం నేడు 26 రాష్ట్రాల్లోని 104 జిల్లాల్లో 15వేలకు పైగా ఆరోగ్య కేంద్రాల్లో అమలవుతోంది. అసాంక్రమిక వ్యాధులతో సంభవించే మరణాలను 2025 నాటికి 25శాతం మేర తగ్గించాలనేది(25/25) దీని లక్ష్యం. కొవిడ్ వల్ల ఈ కార్యక్రమానికి కొంత అంతరాయం కలిగింది కాబట్టి, లక్ష్యం చేరుకోవడానికి ఇంకొంత సమయం పట్టవచ్చని 2021 నాటి మధ్యంతర ఫలితాలు సూచిస్తున్నాయి. ఆ ఏడాది డిసెంబరు నాటికి అంచనా వేసిన రోగుల్లో అయిదో వంతు(దాదాపు 21లక్షల మంది) మాత్రమే పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ విషయంలో మహారాష్ట్ర, కేరళలు వరసగా 27, 22శాతాలతో అగ్రస్థానంలో నిలుస్తున్నాయి. తొలిదశలోనే కార్యక్రమం ప్రారంభమైన తెలంగాణలో ఇంకా 18.7శాతమే నమోదయ్యారు.

# సంపాదకీయం

## తిరోగమనంలో పురోగామి భారత్

భారత్, పాకిస్థాన్‌లు ఏకోదరులు. బ్రిటిష్ వలస పాలన నుంచి ఏకకాలంలో విముక్తమై స్వతంత్ర దేశాలుగా ఆవిర్భవించాయి. ఉమ్మడి రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక వారసత్వమున్నప్పటికీ ఎనిమిది దశాబ్దాల స్వతంత్ర అస్తిత్వంలో అవి భిన్న బాటలలో నడిచాయి. భారత ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిన అభివృద్ధి చెందింది. భారత్ తలసరి ఆదాయం పాకిస్థాన్ తలసరి ఆదాయం కంటే రెండు రెట్లు ఎక్కువ. ఇండియా సమైక్యంగా ఉన్నది. పాకిస్థాన్ 1971లో, అత్యధిక జనాభా ఉన్న తన తూర్పు విభాగాన్ని కోల్పోయింది. తూర్పు పాకిస్థాన్ బంగ్లాదేశ్‌గా ప్రభవించింది. ఇండియా విధిగా ప్రతి ఐదేళ్ల కొకసారి ఎన్నికలు నిర్వహిస్తోంది. అధికారానికి వివిధ రాజకీయ పార్టీలు తీవ్రంగా పోటీడుతున్నాయి. పాకిస్థాన్‌లో ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలి, ఫలితాలు ఎలా ఉండాలన్న విషయాన్ని సైనికాధికారులు నిర్ణయిస్తారు! పాకిస్థాన్ కంటే ఇండియా ఎందుకు మెరుగ్గా, సమున్నతంగా ఉన్నది? తమ మత ఔన్నత్యం ఉత్కృష్టమైనది కనుక ఇస్లాంపై స్వతస్సిద్ధ, ఆధిక్యత కలిగి ఉన్నదని, ఇదే భారత్ సమున్నతికి కారణమని హిందూ మత దురభిమానులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. సత్యమేమిటి? అది భిన్నంగా ఉన్నది.భారత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య (భారత రిపబ్లిక్) పితామహులు, మాతృమూర్తులు మత దురభిమానాన్ని తోసిపుచ్చారు. మత ప్రాతిపదిక ఆధిక్యతావాదాలను తిరస్కరించారు. ఇదే మనలను పాకిస్థాన్‌కు భిన్నంగా ప్రగతిశీల బాటలో నిలిపింది. భారత రాజ్యాంగం పురాతన హిందూ రాజరిక పాలనా నమూనాలను తిరస్కరించింది. ఒక వ్యక్తి, ఒక ఓటు ఆధారంగా ఉండే రాజకీయ వ్యవస్థ వైపు మొగ్గు చూపింది. కుల అసమానతలు, జెండర్ వివక్షలతో ఘనీభవించిన సంప్రదాయ సామాజిక నిచ్చెన మెట్ల వ్యవస్థను గర్హించింది. మతాన్ని రాజ్యవ్యవస్థతో మిళితం చేసేందుకు నిర్ద్వంద్వంగా నిరాకరించింది. పాకిస్థాన్ అలా చేసినప్పటికీ భారత్ తన లౌకిక, ప్రజాస్వామిక విశ్వాసాలకు పూర్తిగా కట్టుబడిపోయింది. స్వతంత్ర భారతదేశ నాయకులు ఆధునిక విజ్ఞానశాస్త్రానికి అధిక ప్రాధాన్యమిచ్చారు. సహేతుక ఆలోచనా ధోరణులను పెంపొందించారు. ఆర్థిక ప్రగతిని ప్రోత్సహించారు. భారత రిపబ్లిక్ సంస్థాపక విలువలు అయిన ప్రజాస్వామ్యం, బహుళత్వ వాదంను ఇండియా సదా గౌరవించలేదు, అనుసరించ లేదు. 1975%-%77 అత్యవసర పరిస్థితి కాలంలో దేశ ప్రజలకు ప్రజాస్వామిక హక్కులు, పౌర స్వేచ్ఛలు లభించలేదు. కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు రాజ్యవ్యవస్థ హింసాకాండను చవి చూశాయి. మైనారిటీలపై మళ్లీ మళ్లీ దాడులు జరుగుతూనే ఉన్నాయిబీ విదేశీయులపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. అయినప్పటికీ రిపబ్లిక్ సంస్థాపక విలువలు సుస్థిరంగా ఉన్నాయి. 1991లో లైసెన్స్%-కోటా రాజ్ రద్దయిన దరిమిలా రెండున్నర దశాబ్దాలలో దేశంలో అద్వితీయమైన అభివృద్ధి జరిగింది. ఇండియా కనుక సంకుచిత ప్రాతిపదికలపై ప్రాంతాల వారిగా చీలిపోయినా, నిరంకుశ పాలనలో ఉండిపోయినా, లేక మత రాజ్యంగా పరిణమించినా ఆ అద్భుత ఆర్థిక ప్రగతి సాధ్యమయ్యేది కాదు. ప్రచ్ఛన్నయుద్ధానంతర పరిస్థితులు ఆర్థిక పురోగతికి కల్పించిన అవకాశాలను పాకిస్థాన్ సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఎందుకని? దేశ రాజకీయాలలో సైన్యం జోక్యం పెరిగిపోవడం, పాకిస్థానీయుల దైనందిన జీవితాలలో ఛాందసవాద ఇస్లాం ప్రభావం పెరిగి పోవడమే అందుకు కారణాలు. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించడం, ఒసామా బిన్‌లాదెన్‌కు ఆశ్రయమివ్వడం, అణ్వస్త్రాల వ్యాప్తికి కీలకంగా తోడ్పడడం మొదలైనవి అంతర్జాతీయ సమాజంలో పాకిస్థాన్ ప్రతిష్ఠను దెబ్బతీశాయి. భారత్, పాకిస్థాన్‌లు పూర్తిగా భిన్న బాటల్లో నడిచినప్పటికీ ప్రపంచ దేశాలు ఇప్పటికీ కొన్నిసార్లు రెండిటినీ ఒకే గాటన నిలబెడుతున్నాయి. ప్రతి విషయంలోను ఉభయ దేశాలను కలిపి ప్రస్తావిస్తున్నాయి! కశ్మీర్‌పై మూడు యుద్ధాలు జరగడమే అందుకొక ప్రధాన కారణం. అయితే ఈ శతాబ్ది తొలినాళ్ల నాటికి భారత్ అన్ని విధాల అసాధారణ పురోగతి సాధించడంతో 'ఇండో%-%పాక్' ప్రశ్నపై తర్జనభర్జనలు ఆగిపోయాయి. ఇండియా తన అద్భుత పురోగతితో ఫలప్రదంగా పాకిస్థాన్‌తో తనను కలిపి చూసే ధోరణుల నుంచి బయటపడింది. అదే సమయంలో ఇండియాను చైనాతో కలిపి ప్రస్తావించడం ప్రారంభమయింది. 'చిండియా' అనే భావన బాగా ప్రాచుర్యం పొందింది. అయితే ఇండియా ప్రజాస్వామిక సంప్రదాయాలు, బహుళత్వవాద విలువల కారణంగా జపాన్, ఉత్తర అమెరికా, యూరోపియన్ దేశాల ప్రభుత్వాల, ప్రజల, మదుపుదారుల మద్దతును విశేషంగా పొందింది. అయితే ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడి, దానికి మన ప్రభుత్వ ప్రతిస్పందన ఫలితంగా భారత్, పాకిస్థాన్‌ల గురించి కలిపికట్టుగా మాట్లాడడం మళ్లీ ప్రారంభమయింది. భారత్ సమున్నతిని తక్కువ చేసే విధంగా హైఫనేషన్‌ను మళ్లీ ఉపయోగిస్తున్నారు. భారత్, పాకిస్థాన్ అని విడివిడిగా కాకుండా భారత్%-%పాకిస్థాన్ అని ప్రస్తావిస్తున్నారు!

# మళ్లీ చైనా 'నామకరణోత్సవం'



కయ్యానికి కాలుదువ్వటం, గిల్లికజ్జాలకు దిగటం చైనాకు అలవాటైన విద్య. అందులో భాగంగానే మన అరుణాచల్‌ప్రదేశ్ ప్రాంతాలకు మాండరిన్ పేర్లు తగిలించి మళ్లీ పేచీకి దిగింది. తమ దేశంలో పేర్లు మార్చుకుంటే అది అంతర్గత వ్యవహారమవుతుంది. దాని వెనక ఏ సెంటిమెంటువున్నదో బయటివారికి అనవసరం. కానీ పొరుగు ప్రాంతాలకు కొత్త పేర్లు ఆలోచించే భారాన్ని ఎందుకు నెత్తినేసుకున్నట్టు? ఏదైనా ప్రాంతాన్ని సొంతం చేసుకునేముందు ఆ ప్రాంతానికి తమదైన పేరు తగిలిస్తే సరిపోతుందని చైనా నేతలు భావిస్తున్నట్టున్నారు. సంబంధాలు మెరుగుపడతాయనుకున్న ప్రతిసారీ కొత్త పేచీకి దిగటం చైనాకు రివాజైంది. 2020లో గల్వాన్ లోయలో అకారణంగా ఘర్షణ లకు దిగి మన జవాన్లు 20మందిని బలితీసుకుంది. తాను కూడా మన జవాన్ల చేతుల్లో భారీ నష్టం చవిచూసింది. చర్చోపచర్చల తర్వాత ఇప్పుడిప్పుడే సంబంధాలు మెరుగవుతు న్నాయి. మానస సరోవర యాత్రకు మన యాత్రికులను అనుమతిస్తామని నాలుగేళ్ల తర్వాత ఇటీ వలే చైనా ప్రకటించింది. ఈలోగానే హఠాత్తుగా ఈ వివాదాన్ని తెరపైకి తెచ్చింది. అరుణాచల్‌పై ఏదోరకంగా ఆధిప త్యాన్ని చాటుకునే ప్రయత్నం చేయటం, దాన్ని 'వివాదాస్పద ప్రాంతం'గా అభివర్ణించటం చైనా ఎప్పుడూ మానుకోలేదు. ఇరు దేశాల మధ్యా సుహృద్భావ సంబంధాలు ఏర్పడి అయిదు దశాబ్దాల వుతోంది. శిఖరాగ్ర సమావేశాలు జరగటం, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కుదరటం, ఇరువైపులా పౌరులు రాకపోకలు సాగించటం వంటివన్నీ కొనసాగుతున్నాయి. కానీ మన అధినేతలెవరైనా అరుణాచల్ వెళ్లినప్పుడల్లా మతిభ్రమించినట్టు గొడవకు దిగటం అలవాటైంది. గగనతలాన్ని అతిక్రమించి అరుణాచల్‌లోకి చైనా యుద్ధ విమానాలు చొచ్చుకురావటం కూడా షరా మామూలే. ఈ చిత్ర విచిత్ర విన్యాసాల్లో భాగమే అరుణాచల్‌లోని ప్రాంతాలకు కొత్త పేర్లు పెట్టడం. మొదటగా 2017లో దీన్ని ప్రారంభించింది. అటు తర్వాత 2021నుంచి వరసగా ఇదే పని చేస్తోంది. మళ్లీ తాజాగా మరోసారి తన పైత్యాన్ని ప్రదర్శించింది. 2017లో మొత్తం ఆరు ప్రాంతాలకు కొత్త పేర్లు పెట్టింది. ఇంచుమించు ఆ రాష్ట్రం నలుదిక్కులావున్న ప్రాంతాలు ఇందులో ఉన్నాయి. 2021లో 15 జనావాస ప్రాంతాలూ, నాలుగు పర్వతాలూ, రెండు నదులూ, ఒక పర్వతప్రాంత మార్గమూ ఎంపిక చేసుకుని మాండరిన్ పేర్లు పెట్టింది. 2023లో 11, ఆ మరుసటేడాది 30 ప్రాంతాలు ఎంపిక చేసుకుని పేర్లు మార్చింది. తాజాగా 27 ప్రాంతాలకు చైనా కొత్త పేర్లు పెట్టింది. ఇందులో రెండు భూభాగాలూ, రెండు జనావాస ప్రాంతాలూ, అయిదు పర్వత శిఖరాలూ, రెండు నదులతోసహా అనేకం ఉన్నాయి. ఈసారి అదనపు విశేషం ఏమంటే... వీటిని పాలనాపరమైన సబ్ డివిజన్లుగా విభజించి ఏవి ఏ పరిధిలోకొస్తాయో ఏకరువు పెట్టింది. పైకి చూడటానికి ఇదంతా తెలివితక్కువతనంగా, పనికిమాలిన చర్యగా అనిపించవచ్చు. కానీ భవిష్యత్తులో ఆ ప్రాంతాలు తనవేనని దబాయించటానికే ఇంత శ్రమ తీసుకుంటున్నదని వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులంటారు. దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో దీవులకు కూడా ముందు ఈ మాదిరిగానే పేర్లు తగిలించి, అటుతర్వాత అవి ఎప్పటినుంచో తమవని పేచీకి దిగింది. జపాన్‌తోనూ సెంకాకు దీవుల విషయంలో ఇదే మాదిరిగా గొడవ ప్రారంభించింది. అరుణాచల్‌లో దాదాపు 90,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని తనదిగా చెప్పుకోవటం చైనాకు ఎప్పటినుంచో అలవాటు. మన దేశం బ్రిటిష్ వలసపాలకుల ఏలుబడిలోవుండగా 1914లో సిమ్లాలో భారత్, టిబెట్‌ల మధ్య సరిహద్దు ఒప్పందం కుదిరింది. దాని ఆధారంగా ఉనికిలోకొచ్చిన మెక్‌మెహన్ రేఖ రెండు ప్రాంతాలనూ విభజిస్తుంది. ఆ సమయంలో చర్చల్లో పాల్గొన్న చైనా ప్రతినిధి ఇందుకు ఆమోదం తెలిపేందుకు నిరాకరించాడు. అంతర్జాతీయ ఒప్పందాలు కుదుర్చు కునే స్వాతంత్ర్యం టిబెట్‌కు లేదని వాదించాడు. 1949లో అక్కడ కమ్యూనిస్టులు అధికారంలోకొచ్చాక వారు కూడా ఈ వాదననే తలకెత్తుకున్నారు. చారిత్రకంగా అరుణాచల్... టిబెట్‌లో అంతర్భాగమని చెబుతూ అందుకు తవాంగ్, లాసాల్లోని బౌద్ధారామాల మధ్య ఉన్న సంబంధాలను ఏకరువు పెడుతోంది. అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌గా భావిస్తూ తనదైన మాండరిన్‌లో జంగ్నాన్ అనటం, అక్కడివారికి విడి వీసాలు జారీచేయటం కూడా పాత ధోరణే. ఒకపక్క వాస్తవాధీనరేఖ వద్ద అయిదేళ్ల క్రితం జరిగిన ఘర్షణలపై చర్చలు సాగుతూ, ఇప్పుడి ప్పుడే సాధారణ పరిస్థితులు ఏర్పడుతుండగా మళ్లీ పేర్ల జోలికి పోవటంలో మతలబువుంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు చైనా అందించిన ఆయుధ సామగ్రి సంగతి వెల్లడైంది. అవి మన త్రివిధ దళాల శక్తిముందు సరిపోలేదు. మనతో చెలిమికి చిత్తశుద్ధితో ప్రయత్ని స్తున్నట్టు కనబడుతూనే ఈ వివాదంలో పాక్ పక్షం చేరింది. ఈ సమయంలో పేర్ల వివాదం రాజేస్తే దృష్టి మళ్లించటం సులభమవుతుందని చైనా అంచనా వేసుకున్నట్టు కనబడుతోంది. వ్యూహాత్మకంగా అరుణాచల్ మనకెంతో ముఖ్యమైనది. ఈశాన్య భారత్‌కు ఇది రక్షణకవచంగా ఉపయోగపడు తుంది. ఈ ప్రాంతాన్ని ఎలాగైనా సొంతం చేసుకుంటే ఆగ్నేయాసియా దేశాలతో సాన్నిహిత్యం మరింత పెరుగుతుందని చైనా ఆశిస్తోంది. అదీగాక ఇక్కడ సహజవనరులు పుష్కలంగావున్నాయి. జల విద్యుదుత్పత్తికి వీలుంటుంది. ఈ ప్రాంత నదుల్ని గుప్పెట్లో పెట్టుకుంటే భవిష్యత్తులో నీటిని ఆయుధంగా వాడుకోవచ్చు. ఇంత దురాలోచనతో చైనా వేస్తున్న ఎత్తుగడలను మొగ్గలోనే తుంచటం, పేర్లు మార్చినంతమాత్రాన భౌగోళిక వాస్తవికతలు తారుమారు కావని చెప్పటం అవసరం.

# చూడటమే కాదు.. చదవడం అవసరమే!

ఇవ్వాళ మొత్తంగా భాష రూపమే మారిపోయి దృశ్య మాధ్యమంగా మారిపోతున్నది. దాదాపు మారిపోయింది కూడా. మరోవైపు మాతృభాషను సంరక్షించుకోవాలన్న ఉద్యమం మొదలైంది. నిజానికి తెలుగు భాష విషయానికి వస్తే "ఇంట్లో మార్కుల గోల కాలేజీల్లో రాంకుల హేల" మొదలైన 90వ దశకం ఆరంభంలోనే మాతృ భాష ప్రశ్నార్థకంలో పడింది.

### కాలం చెల్లిన సిలబస్‌తో.. పరీక్షలా?

భాష/ మాటల సందడి కాదు, / శబ్ద సమూహమూ కాదు / అది ఆలోచనల ప్రవాహం, భావాల ప్రయాణం/ భాష/ స్తబ్దత నిండిన శిల కాదు / నిరంతర చలనశీలి / అది ఏకరూపి కాదు / బహురూపి.. స్థలానికీ/ స్థలానికీ భాష మారుతుంది / స్వరానికీ స్వరానికీ / యాస మారుతుంది. నాలుగడుగులు వేస్తే / దాని నడకా మారుతుంది.

స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారి 10%ష్ట్ర% పాస్..

అన్నీ చూడటమే..

మార్కుల కోసం సంస్కృతాన్ని ప్రవేశపెట్టినప్పుడే మన భాష ఉనికి తప్పింది. అప్పటి నుంచి మౌనంగా ఉండి ఇప్పుడు ఉద్యమం అంటే ఎలా? ఇక మరోవైపు సంస్కృతం, తమిళం, హిందీ గొడవ జరుగుతూనే ఉంది. ఇదంతా ఇట్లా వుంటే 21వ శతాబ్దంలో ఆధునిక తరం 'చదివే సంస్కృతి' నుంచి వేరై పోతూ చూసే సంస్కృతికి దగ్గరవుతున్నారు. ముఖ్యంగా గత దశాబ్ద కాలం నుంచి ఒక్క చదివే అలవాటు మినహా అన్ని మాధ్యమాలూ పెరిగాయి. అంతా చూడడమే టీవీ చూస్తారు, సినిమా చూస్తారు, కంప్యూటర్ చూస్తారు, స్మార్ట్ ఫోన్ మాట్లాడానికంటే బొమ్మలు, వీడియోలు చూడటానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇలా ఒకటేమిటి అన్నీ చూడ్డమే.

### ఆసుపత్రిలో డాక్టర్ లేకపోతే.. ప్రత్యామ్నాయ డాక్టర్‌ను సమకూర్చలేరా?

చెత్తనంతా చూసే సంస్కృతి..

చిన్న పిల్లల నుంచి మొదలు అందరూ ఇలా చూసేందుకు అలవాటు పడిపోతున్నారు. అక్షరాలు రాయడానికీ, చదవడానికీ కూడా ఇమేజ్‌లనే వాడే సంస్కృతిని మనం చూస్తున్నాం. అయితే ఈ చూడడం అనే ప్రక్రియలో అంతా సరిగ్గానే ఉందా? చూస్తూ ఉన్న వాళ్ళపైన ఈ ఇమేజెస్, మూవింగ్ ఇమేజెస్‌కు సంబంధించిన ప్రభావాలు ఎలా వుంటున్నాయి? వాటి ప్రతి ఫలనాలు సమాజం పైన ఎట్లా ఉంటున్నాయనే అవగాహన కొరవడడం విచారకరం. దృశ్య సంస్కృతికి, దృశ్య సాక్షారతకు (విజువల్ లిటరసి) సంబంధించిన కనీస పరిజ్ఞానం లేకపోవడం వల్ల టీవీలూ, ఇంటెర్నెట్‌లు నట్టింట్లో కుమ్మరిస్తున్న చెత్తనంతా చూస్తూ పిల్లలూ పెద్దలనే కాదు మొత్తం సమాజమే గాడి తప్పి కనీస విలువలు లేని ఒక విష సంస్కృతికి అలవాటు పడిపోతున్నారు. వాళ్లు చూపిస్తున్న దాన్ని గుడ్డిగా చూస్తూ మంచేదో చెడేదో భేదం గుర్తించగలిగే పరిస్థితి లేకపోవడంతో పరిస్థితి దారుణంగా తయారవుతున్నది.

బెట్టింగ్ వ్యసనం నుండి యువతను కాపాడాలంటే..

విద్యను వ్యాపారం చేసి..



ముఖ్యంగా భావి సమాజానికి ప్రతినిధులుగా ఉండవలసిన విద్యార్థులకు మాతృభాష, విజువల్ లిటరసీలకు సంబంధించిన మౌలిక విషయాలేమైనా అందుతున్నాయా? లేదా అన్న విషయాన్ని ఇవాళ ప్రభుత్వాలూ, మేధావులూ, విద్యావేత్తలూ ఆలోచించాల్సిన అవసరం వుంది. ఒక వైపు ప్రభుత్వాలు డిజిటల్ తరగతి గదులూ, స్కిల్ డెవలప్‌మెంట్ అంటూ ఉంటే మరో పక్క ప్రైవేటు విద్యాసంస్థలు ఈ స్కూల్స్, డిజి స్కూల్స్ అంటూ విద్యను మొత్తంగా వ్యాపారం చేసి తరగతి గదుల్లో ప్రొజెక్టర్లు, కంప్యూటర్లు అంటూ ఊదరగొడుతున్నాయి.

విచక్షణ లేని విజువల్ మాధ్యమం

నిజానికి ఒక బొమ్మ వేయి పదాలకు సమానం. ఇక వీడియో లేదా సినిమానయితే ఎన్నో భావాల్ని నేరుగా ప్రేక్షకుని మనసులోకి తీసుకెళు తుంది. అంతగా ప్రభావం చూపించగల విజువల్ మాధ్యమాన్ని గురించి సమాజం కనీసం ఆలోచన చేస్తున్నదా? అంటే జవాబు నిరాశాజనకంగానే ఉంది. అసలు మంచి విజువల్ ఏదో, చెడు విజువల్ ఏదో, మంచి సినిమాను లేదా మంచి వీడియోను ఎట్లా అర్థం చేసుకోవాలో నేర్పించే వ్యవస్థ నిర్మించుకోలేక పోవడం ఇవాల్టి విషాదం. ఆ స్థితిలో అర్థం లేని చెత్త దృశ్యాల్ని చూస్తూ పిల్లలు పాడై పోతున్నారని బాధ పడడంలో అర్థం లేదు. చూసే దృశ్యాలకు సంబందించి దృశ్య సాక్షారతను అందించలేనపుడు పిల్లలే కాదు పెద్దలు కూడా విలువలు లేని బొమ్మలకూ, సీనిమాలకూ వీడియోలకూ అలవాటు పడిపోతారు. అందుకు వాళ్లని కాకుండా పాలకుల్నీ, ప్రణాళికా నిర్మాతల్ని మేధావుల్నీ నిందించాల్సి ఉంటుంది. నిజానికి వర్తమాన సమాజం ప్రసార మాధ్యమాల ప్రభావంలో పడి కొట్టుకు పోతున్నది. అంతే కాదు పూర్తిగా ఇమేజ్ చట్రంలో కూరుకుపోతున్నది.

చదివే అలవాటు ఎక్కడికెళ్ళింది?

ఇదంతా ఇట్లా ఉంటే భాష గురించి చదివే అలవాటు పెంపొందించడం గురించి కవులూ రచయితలూ మేధావులూ ఏమయినా ప్రయత్నాలు చేస్తున్నారా? అన్నది మరో మౌలిక ప్రశ్న. ఇంట్లో గాని స్కూళ్ళు, కాలేజీల్లో కానీ నాన్ అకడెమిక్ పుస్తకాలు చదివే అలవాటుని ఏమయినా ప్రోత్సహిస్తున్నామా? ఎంతసేపూ కెరీర్, కాంపిటీషన్‌లకు మాత్రమే ప్రాదాన్యతనిస్తున్నామా? అనేది ఆలోచించాల్సి ఉంది. నూతన తరం తమ తమ భావాల్ని వ్యక్తం చేసేందుకు ఒకవైపు లిఖిత భాష, మరోవైపు అర్థవంతమైన దృశ్యాలని ఆవిష్కరించడంలో ఆసక్తిని పెంచాలి. చూసే అలవాటుతో పాటు చదివే అల వాటుని పెంపొందించాలి. దాని రీడర్స్ క్లబ్స్, గ్రంథాలయాలు, విజువల్ లిటరసీ సెంటర్స్‌ని ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తే భాష మిగులుతుంది. మాతృభాష పరిఢవిల్లుతుంది. 'చీకటికి ఉనికి లేదు / వెల్తురు క్షీణించడమే చీకటి' / అందుకే చిన్న వయసులోనే / మనస్సుల్లో వెలుగులు / నింపే ప్రయత్నం జరగాలి.

# కాలం చెల్లిన సిలబస్‌తో.. పరీక్షలా?

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని రెవెన్యూ విభాగానికి చెందిన డిపార్ట్‌మెంటల్ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను పరిశీలిస్తే అందులో కాలం చెల్లిన చట్టాలు, ప్రస్తుత పరిస్థితిలో ఉన్న చట్టాలు లేకపోవడం మరీ ముఖ్యంగా రాష్ట్రం ఏర్పడి సుమారు 11 సంవత్సరాలు దాటినా ఇప్పటికీ ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన చట్టాలు సిలబస్‌లో ఉండటం శోచనీయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా రాష్ట్రానికి సంబంధించిన భూ చట్టాలు, సిలబస్‌లో చేర్చాలన్న ఆలోచన ఇప్పటికీ రెవెన్యూ విభాగానికి రాకపోవడం హాస్యస్పదం. కొత్తగా ప్రభుత్వ విభాగంలో వివిధ హోదాల్లో చేరిన ఉద్యోగులకు తమ శాఖకు సంబంధించిన చట్టాలు, వివిధ విషయాలపై తగు అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశ్యంతో అలాగే పై స్థాయి పదోన్నతి పొందాలన్నా, రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సంవత్సరానికి రెండుసార్లు శాఖ పరమైన డిపార్ట్‌మెంటల్ పరీక్షలు నిర్వహిస్తుంది. అందులో నిర్ణీత గడువులో ఉత్తీర్ణత సాధిస్తేనే ప్రొబేషన్ డిక్లరేషన్ కానీ, పై స్థాయి పదోన్నతికి గానీ అర్హత సాధిస్తారు.

స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారి 10%ష్ట్ర% పాస్..

కొత్త చట్టాలు వచ్చినప్పటికీ..

రెవెన్యూ విభాగానికి సంబంధించిన డిపార్ట్‌మెంటల్ పరీక్షలను టీజీపీఎస్సీ రెవెన్యూ చట్టాలకు సంబంధించిన సెలబస్‌తో నాలుగు పేపర్లుగా పార్ట్-1 (%షశీవ అశీ%-18), పార్ట్-2 (%షశీవ అశీ%-27), పార్ట్-3 (%ఎశీవ అశీ%-43), పార్ట్- 4 (%ఎశీవ అశీ%-62) తో పాటు జ్యూడిషీయల్‌కు సంబంధించిన %జన్రాజ ఎ జూజ ఎ జుజఅనవఅవెవ ఖవ్ష్% కు సంబంధించిన సిలబస్‌తో పరీక్షలు నిర్వహిస్తుంది. అయితే, ఒకసారి ఈ సిలబస్‌ను పరిశీలిస్తే అందులో కాలం చెల్లిన చట్టాలు, ప్రస్తుత పరిస్థితిలో లేని చట్టాలు.. మరీ ముఖ్యంగా ఇప్పటికీ ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన చట్టాలు ఉండటం శోచనీయం. పేపర్ వారీగా సిలబస్‌ను పరిశీలిస్తే.. పేపర్-1లోని 10 చట్టాలలో 5 చట్టాలు ప్రస్తుత పరిస్థితికి ఏ మాత్రం సరిపోవు. ఇక పేపర్-2లోనూ అంతే. ఇక పేపర్-3లో నైతే జమా బంధీ ప్రక్రియలో తయారు చేసే గ్రామ లెక్కల గురించి సిలబస్ ఉంది.




ఇక పేపర్-4లో నైతే చాలా వరకు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన చట్టాలే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక చాలామటుకు కొత్త చట్టాలు అమలులోకి వచ్చాయి. ఉదా. పంచాయితీ రాజ్, మున్సిపల్ చట్టాలు, సివిల్ సప్లయ్ సంబంధించినవి. గ్రామ లెక్కలలో మార్పులు జరిగాయి. ఇక ధరణి పోర్టల్ అమలులోకి వచ్చాక కొన్ని రికార్డులు కేవలం ఆన్‌లైన్‌లోనే జనరేట్ అవుతున్నాయి. ఇన్ని మార్పులు వచ్చాకా కూడా ఇంకా పాత సిలబస్‌ను కొనసాగించడం ఆలోచించదగ్గ విషయం.

ఆసుపత్రిలో డాక్టర్ లేకపోతే.. ప్రత్యామ్నాయ డాక్టర్‌ను సమకూర్చలేరా?

చట్టాలకు అనుగుణంగా సిలబస్ లేక..

కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాక వాటిపై పోలీసు డిపార్ట్‌మెం ట్‌లో అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది. అయితే రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో వారికి సంబంధించిన సెక్షన్లపై ఇంత వరకు ఎలాంటి అవగాహన తరగతులు నిర్వహించకపోవడంతో, రెవిన్యూ డిపార్డ్‌మెంట్ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుంది. గతంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు డిస్క్రిప్టివ్‌గా ఉండేవి. ఇప్పు డు ఆబ్జెక్టివ్ టైప్‌లో ఉండటం, అందులో 40 మార్కులతో ఉత్తీర్ణతకు అవకాశం ఉండ టం వలన సిలబస్‌ను పట్టించుకోకుండా గుడ్డిగా మార్కులు సాధించుకోవడం అభ్యర్థులకు సులువుగా మారింది. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, రెవిన్యూ విభాగం వారు ఈ అంశంపై దృష్టి పెట్టి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉన్న చట్టాలకు సిలబస్‌లో రూపొందించడం, అలాగే రెవిన్యూ విభాగానికి చెందిన 4 పేపర్ల బదులుగా వాటిని 2కి కుదించడం, అదే విధంగా జ్యుడిషియల్‌కు సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలను సిలబస్‌లో పెట్టడం ఎంతైనా అవసరం ఉంది. ఎందుకంటే రెవిన్యూ ఉద్యోగులు కొన్ని హోదాల్లో ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌గా వ్యవహరిస్తుండటంతో కొత్త చట్టాలపై వారికి కొంత అవగాహన అవసరం.

బెట్టింగ్ వ్యసనం నుండి యువతను కాపాడాలంటే..

కొత్త సిలబస్ రూపొందించడానికి..

రెవెన్యూ డిపార్ట్‌మెంటల్ పరీక్షల సిలబస్ మార్చమని రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రభుత్వాలను పలుమార్లు కోరినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో పాత సిలబస్‌తోనే పరీక్షలు నిర్వహిస్తున్నామని, కమిషన్ ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ సిలబస్ మార్పు అంశంపై తగు దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. ఎందుకంటే సర్వీస్ కమిషన్ ద్వారా, జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి డిప్యూటీ కలెక్టర్లకు నేరుగా నియామకం చేయడంతో పాటు కొత్తగా కాంపెన్సేట్ ద్వారా, ఇతర పద్ధతుల ద్వారా డిపార్ట్‌మెంట్‌కు కొత్తవారు రావడంతో వారికి డిపార్ట్‌మెంట్ చట్టాలపై తగు అవగాహన కలిగి ఉంటే తప్ప, ప్రభుత్వం సజావుగా సాగే అవకాశం ఉండదు. కాబట్టి ఈ సిలబస్ రూపొందించడానికి అనుభవం గల ప్రస్తుతం పనిచేస్తున్న (చట్టాలపై అవగాహన ఉన్నవారు),

# పత్తికొండ డివిజన్ లో కురిసిన వర్షం

## తుగ్గలిలో 45.2 మిమి



, పత్తికొండ :- పత్తికొండ రెవిన్యూ డివిజన్ లో 77 మిమి వర్షం కురిసినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ కృష్ణగిరి మండలంలొ 2.6 మిమి, పత్తికొండ మండలంలొ 21.4 మిమి, మద్దికేర మండలంలో 12.4 మిమి, దేవనకొండ మండలంలో 2.4, మిమి, తుగ్గలి మండలంలో అధికంగా 45.2 మిమి వర్షం కురిసిందని తెలిపారు. ఆస్పరి, హాలహర్వి, ఆలూరు చిప్పగిరి మండలాలలో ఎలాంటి వర్షపాతం నమోదు కాలేదని వారు తెలిపారు. డివిజన్ లొ 77 మిమి వర్షం కురవగా, డివిజన్ ఆవేరేజ్ 8.6 మిమి వర్షం కురిసిందని వారు తెలిపారు.

# పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సమస్యను పరిష్కరించండి

ఎంఐజి లే అవుట్ ను త్వరగా పూర్తి చేయాలి.

వరదయ్యపాలెంలో బీసీ బాలికల హాస్టల్ ను త్వరగా ప్రారంభించాలి

పేదల ఇళ్ల స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లను ఇప్పించండి

జేసీ శుభం బన్సల్ కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వినతి



:వరదయ్య పాలెం మే 17, వరదయ్య పాలెం ఇల్లు లేని పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ను కోరారు. శనివారం ఎమ్మెల్యే తిరుపతి లోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఈ మేరకు వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదయ్యపాలెం లో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడానికి ల్యాండ్ అక్విజిషన్ ప్రక్రియ పూర్తయ్యిందని, వాటిని అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని జేసీ ని కోరారు. అలాగే వరదయ్యపాలెం కు బీసీ బాలికల హాస్టల్ ను ప్రభుత్వం మంజూరు చేసిందని, మంజూరైన హాస్టల్ ను త్వరగా ప్రారంభించి విద్యార్థినులను ఆదుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విజ్ఞప్తి చేశారు. సత్యవేడు మండలం వా నెల్లూరు లో తుడా నిధులతో ఎం.ఐ.జి లే అవుట్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. చివరగా సత్యవేడు నియోజకవర్గంలోని పేదల ఇంటి స్థలాలకు పోజిషన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ఏడు మండలాల తహాశీల్దారు లకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా, కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా తప్పక ఆదేశాలు ఇప్పిస్తామని జాయింట్ కలెక్టర్ తెలిపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. తన వినతులకు జేసీ శుభం బన్సల్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆది మూలం వెల్లడించారు.

# రోడ్డుకు మరమ్మతులు వీధిలైట్లు కొరకు వినతి



రేణిగుంట, వెంకటాపురం రోడ్డుకు మరమ్మత్తుల చేయాలని వీధిలైట్లు అమర్చాలని ఓబిసి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పూల వెంకటాద్రి యాదవ్ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం చేరుకున్న పూల వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ వెంకటాపురంకు వెళ్లే రోడ్డు దుర్భర స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ కాలేజీలు ఉండడంతో రేణిగుంట నుండి నిత్యం విద్యార్థులు ప్రజలు ఇదే దారిలో ప్రయాణిస్తుంటారని అద్వాన స్థితిలో ఉన్న రోడ్ల వలన ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. రోడ్డుకు మరమ్మతులు చేసి 10 వీధిలైట్లు వేయాలని ఎంపీడీవో విష్ణు చిరంజీవిని కోరారు.

చంద్రగిరి కోట యువరాజు తుడా రారాజు డాలర్స్ దివాకర్ రెడ్డి...

# అంబేద్కర్ స్టార్ కృష్ణ



రేణిగుంట, :చంద్రగిరి కోట యువరాజు తుడా రారాజు డాలర్స్ దివాకర్ రెడ్డి అని అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ సార్ కృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. శనివారం డాలర్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కార్యాలయం నందు అంబేద్కర్ స్టార్ కృష్ణ ఆధ్వర్యంలో డాలర్స్ దివాకర్ రెడ్డినీ శాలువతో సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టార్ కృష్ణ మాట్లాడుతూ డాలర్ దివాకర్ రెడ్డి చంద్రగిరి కోటకే మణిహారం అని తిరుపతికి రాజకీయాల్లో సంచలనం అని తెలిపారు. డాలర్స్ దివాకర్ రెడ్డికి తుడా చైర్మన్ పదవి లభించడం ఆనందంగా ఉందన్నారు. వినయ విధేయత డాలర్ దివాకర్ రెడ్డి సొంతమన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లన్న, రాజా, మునిరాజా, గురుమూర్తి, గంగరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అనుమానాస్పద మృతి..........



రేణిగుంట, పట్టణంలోని స్నేహ వినైల్ ఫ్యాక్టరీ వద్ద కాలవలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద రీతిలో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పట్టణ వీఆర్వో సుబ్రమణ్యం ఫిర్యాదు మేరకు రేణిగుంట అర్బన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునీ పంచాయతీ సిబ్బంది సాయంతో మృతదేహాన్ని బయటకు తీసి ఆధారాలు సేకరించారు. మృతుడు వయసు సుమారు 45 సంవత్సరాలు ఉంటుందని ఎత్తు సుమారు 5.9 అడుగుల, చామనఛాయ రంగు, మెడలో స్టీల్ చైన్, కుడి చేతికి స్టీల్ కడియం పెట్టుకొని ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు బ్లూ రంగు ఫుల్ షర్ట్ వక్క రంగు ప్యాంటు వేసుకొని ఉన్నట్లు తెలిపారు. మద్యం మత్తులో డ్రైనేజ్ కాల్వలో పడి మరణించి ఉండవచ్చుని లేదా ఎవరైనా హత్య చేసి తీసుకొచ్చి కాలవలో పడేసారేమో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడు ఆచూకీ తెలిస్తే రేణిగుంట పోలీసులను సంప్రదించాలని కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కాలేజీకి తరలించారు. రేణిగుంట పోలీసులు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం ర్యాలీ




రేణిగుంట, : పట్టణంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు, ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ నగేష్ పాల్గొన్నారు. అన్ని శాఖల అధికారులతో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వేణుగోపాలపురం, వడ్డిమిట్ట, శివకుమార్ నగర్ నందు ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని అంటూ రోగాలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ పంచాయతీ సెక్రెటరీ మణి, టిడిపి నాయకులు దేవల్ల రమణ, ఏఎన్ఎమ్ లు, అంగన్వాడీ టీచర్లు, ఎంపీడీవో, ఎంఆర్ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సు కోసం చండీ హోమం జరిపించిన జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్



ఆలూరు : ఆలూరు నియోజకవర్గం ప్రజల కోసం సకాలంలో వర్షాలు కురవాలని, రైతన్నలుకు పంటలు బాగా పండాలని, రైతులు పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో,, సుఖ సంతోషాలతో జీవించాలని, శనివారం బళ్లారి తాలూకా నాగనాతనహల్లి గ్రామంలో నాగనాతన హల్లి స్వామి కుటుంబంతో పూజా కార్యక్రమంలో పాల్గొని చండీ మాత కు హోమం నిర్వహించారు. ఆలూరు ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో క్షేమంగా ఉండాలని కోరుకున్న కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి బెంగళూరు కిషోర్. ప్రజా శ్రేయస్సు కోసం చండీమాత హోమం జరిపించిన బెంగళూరు కిషోర్ కు ప్రజలు సంతోషం వ్యక్త పరిచారు.

# సిపిఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి...

వినతిపత్రం ఇవ్వడానికి పోతే అరెస్టు చేస్తారా....

సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య



కర్నూలు : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కర్నూలు నగరంలో పర్యటన సందర్భంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ప్రాజెక్టు,ఆర్డీఎస్ కుడి కాలువకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని,హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 106 చెరువుల నింపాలని కర్నూలు నగరంలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి గృహాలు నిర్మించాలని,టిడ్కో గృహాలను లబ్ధిదారులకు తక్షణమే అందజేయాలని, జిల్లా సమగ్రాభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడానికి పోయిన సిపిఐ ప్రతినిధి బృందం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప,పార్టీ నగర సహాయ కార్యదర్శులు %జ%.మహేష్,%ణ%. శ్రీనివాసరావు, పార్టీ నాయకులు బాబయ్య, బీ.బీ.రాముడు,అశోక్ తదితరులను పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి అరెస్టు చేసి ఉలిందకొండ పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం దారుణమని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య తీవ్రంగా ఖండించారు.ఆయన పోలీసుల తీరును తప్పు పడుతూ,అర్జీ ఇవ్వడానికి పోతే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సమయంలో ప్రచార సభల్లో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలు జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల వేదవతి,ఆర్డీఎస్ కుడికాలువ,గుండ్రేవుల రిజర్వాయర్,గురు రాఘవేంద్ర ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేస్తామని ఎన్నికల సభలలో చెప్పి ఓట్లు వేయించు కున్నారని అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఈ ప్రాజెక్టులకు ఏమాత్రం నిధులు కేటాయించకుండా గుండు గుండు సున్నా చుట్టి నిర్లక్ష్యం చేయడం చాలా బాధాకరమనీ,రాష్ట్రంలో సోషియో ఎకనామిక్ సర్వేలో రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా పూర్తిగా వెనుకబడిన జిల్లాగా పేదరికంలో అట్టడుగున చివరి స్థానంలో ఉన్నట్లు తేలిందని జిల్లాలో పశ్చిమ ప్రాంతం పూర్తిగా వెనుకబాటుకు గురవుతూ త్రాగడానికి సైతం నీళ్లు దొరకక ప్రజలు అలమటిస్తున్నారని, పనులు లేక సుదూర ప్రాంతాలకు వలస పోయి దుర్భర జీవితం గడుపుతున్నారని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు 200 రోజులకు పని దినాలు పెంచాలని, రోజుకు 700 రూపాయలు కూలీ ఇవ్వాలని జిల్లా సమస్యలపై వినతిపత్రం ఇస్తే తప్పేంటని ఆయన జిల్లా పోలీసు అధికారులను నిలదీశారు.2018 సంవత్సరం జనవరి నెలలో చంద్రబాబు నాయుడు గారు గుండ్రేవుల రిజర్వాయర్,వేదవతి ప్రాజెక్టు, ఆర్డీఎస్ కుడికాలువకు నిధులు కేటాయించినట్లు .ఇచ్చి కోడుమూరు దగ్గర శంకుస్థాపన చేసింది మర్చిపోయారా అని నిలదీశారు.ఈ ప్రాజెక్టులకు ప్రభుత్వం బడ్జెట్లో ఎటువంటి నిధులు కేటాయింపులు చేయకుండా జిల్లా ప్రజలను దగా చేస్తున్నదని ఆయన విమర్శించారు.పోలీసుల తీరులో మార్పు రావడంలేదని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, వెంటనే అరెస్టు చేసిన సిపిఐ నాయకులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులను అన్ని పార్టీలు,ప్రజాతంత్ర వాదులు,మేధావులు అందరూ ఖండించాలని ఆయన కోరారు

# కాంట్రాక్టర్ మరియు ప్రైవేటు ఇంజనీర్ నిర్మాణ లోపం వల్ల గోడకూలి

గాయాల పాలైన క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందించాలి




కర్నూలు జిల్లా : ఎమ్మిగనూరు సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న ఎమ్మిగనూరు పట్టణంలోని కోసిగి రోడ్డు నందు ఎల్లమ్మ బీడు దగ్గర మూడు అంతస్తుల భవన నిర్మాణ దశలో కాంట్రాక్టర్ ఎరియు ప్రైవేటు ఇంజనీర్ జరిపిన నిర్మాణ రాహిత్య లోపాల వలన గాయాల పాలైన క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. శనివారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ గారికి ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ నిన్నటి రోజున(16.05.2025) శుక్రవారం రాత్రి 8 సమయంలో నిర్మాణం నందు గల మూడంతస్తుల భవనం నుండి ఒక గోడ కూలి పక్కనే ఉన్న పూరి గుడిసె రేకుల ఇళ్ల పై నేలకొరిగిందని అన్నారు. గుడిసెలే ఉన్న 14 మంది పేద ప్రజలు ఉమ్మడి కుటుంబంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు . మూడంతస్తుల భవనంలోని గోడ నేలకొరగడం వలన కురువ శ్రీరాములు గారి కుటుంబం నందు గల ఇద్దరు పిల్లలు పై తీవ్ర గాయాలై వారి పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన ఇద్దరు చిన్నారులు లిఖిత,రుచిత కర్నూలు కేర్ హాస్పిటల్ నందు వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో ఉన్నారని తెలిపారు. కురువ శ్రీరాములు కూడా తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. మిగిలిన కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు వలన ప్రమాదం నుండి బయటపడ్డారని అన్నారు. నిర్మాణ బాధ్యత రహితంగా వ్యవహరించిన ప్రైవేటు ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్ పై ఏమ్మిగనూరు మున్సిపాలిటీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇంజనీర్ వారి లైసెన్సును రద్దు చేయాలని కోరారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన వారి నుండి క్షతగాత్రులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, నేలకొరిగిన పూరిగుడిసెకు మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పూర్తిగా కోలుకునేంతవరకు ప్రవేట్ ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్ వారే ఆసుపత్రి ఖర్చులు భరించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా మున్సిపాలిటీ అధికారులు భవన నిర్మాణం చేపడుతున్నటువంటి వారికి పూర్తిగా అవగాహన కల్పించి, నిర్మాణ రహితంగా ఉన్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు

# అలరించిన "శ్రీ దిప్తి నృత్యాలయం"

# కూచిపూడి, జానపద నృత్యాలు







తిరుపతి : అన్నమయ్యపురంలో అన్నమాచార్య భావనా వాహిని సంస్థ వ్యవస్థాపకురాలు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. శోభారాజు గారి ఆధ్వర్యంలో ఈ శనివారం సాయంత్రం , "శ్రీ దీప్తి నృత్యాలయం" గురువు మల్లాది భావన దీప్తిలి" మరియు వారి బృందం "లక్ష్మి శ్రేష్ఠ, సౌమ్య రెడ్డి, మాన్విత, శ్రీ శ్రేష్ఠ, ప్రియ రెడ్డి, తన్వి వల్లూరిపల్లి, శ్రీమతి దివ్య, మాన్య, పూర్విక, శ్రీకరి, దృశిక, ఇషాన్వి, శాన్వి, మనస్వి, శ్రీలేఖ, హేతశ్వి, చార్వి, శ్రీత పంచమి, టి. ఆద్య, గాయత్రి మనస్వి" సంయుక్తంగా "మూషిక వాహిని, వినాయక కౌత్వం, శ్రీ విఘ్నరాజం భజే, అదివో అల్లదివో, రామాయణ శబ్దం, భాగ్యద లక్ష్మి, బ్రహ్మమొక్కటే, ఒకపరి కొకపరి, కులుకక నడవరో, చందన చర్చిత, రామ రామ" అనే సంకీర్తనలకు భక్తి శ్రద్ధలతో కూచిపూడి మరియు జానపద నృత్య ప్రదర్శనల ద్వారా అలరించారు. అనంతరం కళాకారులకు, అన్నమాచార్య భావనా వాహిని పక్షాన సంస్థ వ్యవస్థాపకులు డా. శోభారాజు జ్ఞాపికను అందించారు. చివరిగా శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతి ఇచ్చి వారి తీర్థ ప్రసాదాలతో అన్నమ స్వరార్చన దిగ్విజయంగా ముగిసింది.

# పొగాకు కొనుగోలు వెంటనే ప్రారంభించి పొగాకు రైతులను ఆదుకోవాలి .



ఆత్మకూరు. : ఆత్మకూరు :పొగాకు కొనుగోళ్లలో ఆలస్యం అయితే పొగాకు నల్లబడుతుందని తక్షణమే ఒప్పందం చేసుకున్న కంపెనీలు రైతుల నుండి కొనుగోళ్లు ప్రారంభించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్ మండల కార్యదర్శి వీరన్నలు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కరివేన గ్రామంలో తడిసిన పొగాకు రైతులను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బృందం పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరైతుల నుండి ఒప్పందం కుదుర్చుకొని తీరా పొగాకు పంట వచ్చాక ఇప్పుడు కంపెనీలు ముఖ్యంగా ఆలయన్స్ వన్ కంపెనీ, ఎం ఎల్ కంపెనీ లు పొగాకు కొనకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు.నంద్యాల జిల్లాలో దాదాపు 36 వేల ఎకరాల్లో రైతులు పొగాకు పంట పండించారని, అందులో కౌలు రైతులు కూడా ఉన్నారన్నారు. పండించిన పొగాకు పంటను ఆలయన్స్ వన్, ఎం ఎల్, జీపీ ఐ, ఎం ఎల్ వంటి పొగాకు కంపెనీ లు రైతుల నుండి ఒప్పందం చేసుకున్నప్పటికి కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. జీపీఐ కంపెనీ కొంత కొనుగోలు ప్రారంభించిన ఆలయన్స్ వన్ కంపెనీ 3 నెలల నుండి రైతుల పంటను కొనుగోలు చేయకుండా అప్పుడు ఇప్పుడు అంటూ కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు. ఒక్కొక్క రైతు కంపెనీల మాటలు నమ్మి 2 నుండి 3 ఎకరాలు వరకు పొగాకు సాగు పండించారని, ఇప్పుడు పంటను కొనకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అకాల వర్షం వర్షాల వల్ల తడిసిన పొగాకుల ఆరబెట్టుకోవడానికి రోజు 20 మంది కూలీలతో ఆరబెట్టుకున్నటువంటి పరిస్థితి ఏర్పడతా ఉంది పొగాకు పంటలు బాగానే వచ్చాయి కానీ కంపెనీలు చేసుకున్న అగ్రిమెంట్ అమలు చేయకపోవడంతో రైతులు దగా పడుతున్నారని వారన్నారు తక్షణమే పొగాకు కొనుగోలు చేయాలని లేని పక్షంలో పొగాకు కంపెనీల గోదాములను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నీటి వనరులను రక్షించుకుందాము

# :- ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమములో పాల్గొన్న ఎమ్మెల్యే కేయి







పత్తికొండ :- నీటి వనరులను రక్షించు కుందామని ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్ పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలోని చక్రాల రోడ్డు వీధి లొ ఈఓ నరసింహులు ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాటు చేసిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ " కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటివనరులను కాపాడుకోవాలని, లేకపోతే భవిష్యత్ లొ నీటి కోసం యుద్ధాలు చేయవలసి వస్తుందని అన్నారు. నీటి వృధాను నివారించుట, వ్యర్థ జలాల పునరుద్ధరణ, వేడి తగ్గింపు, పారిశుద్ధ్యం, పునరుత్పాదకత శక్తి , వ్యర్థాల నిర్వహణ, వాతావరణం పై అవగాహన, దీర్ఘకాలిక పర్యావరణ స్పృహను గురించి, " నీరు-మీరు " అంశంపై ప్రజలకు వివరించారు. పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొమ్ము దీపిక, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆయన వీధులలోని చెత్తను శుభ్రం చేసి, ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త ని సేకరించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, నీటి పారుదల సిబ్బంది, ఎలక్ట్రిషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు తెలిపేందుకు వెళితే అరెస్టులా




:కర్నూలు సిటీ : కర్నూలుకు విచ్చేసిన ముఖ్యమంత్రికి సమస్యలు వివరించేందుకు వెళుతుంటే అరెస్టులు చేస్తారా అని కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలుకు విచ్చేసిన సందర్భంగా రాయలసీమ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడానికి ఉమ్మడి కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్యాల డిసిసి అధ్యక్షుడు జె లక్ష్మి నరసింహ యాదవ్, కర్నూల్ సిటీ అధ్యక్షులు షేక్ జిలాని భాష, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రసంగిస్తున్న సభ దగ్గరికి వెళుతుండగా అందర్నీ పోలీసులు అరెస్టు చేసి ఉలిందకొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదనీ ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నదని తెలియజేశారు. అనంతరం షేక్ జిలాని భాష మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు ఇస్తానని చెప్పి ఈరోజు సూపర్ సిక్స్ పథకాలను మర్చి పోయాడని కర్నూలు జిల్లా పర్యటనలో చంద్రబాబు నాయుడు గారు తప్పకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ గుండ్రేవుల, వేదవతి, సిద్దేశ్వరం, ప్రాజెక్టులను నిర్మించి రాయలసీమలో కరువును పారదోలాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు కోఆర్డినేటర్ తేనె నాగరాజు, డోన్ కోఆర్డినేటర్ లాయర్ మద్దిలేటి, శ్రీశైలం కోఆర్డినేటర్ ఇస్మాయిల్, కర్నూలు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు హైమావతి, కాంగ్రెస్ నాయకులు జాకీరు సుబ్రహ్మణ్యం, షేక్ షబ్బీర్, వెంకట్ మొదలగు 20 మంది పాల్గొన్నారు.

## జైనో టాక్సిక్ ఇంప్యూ ఇప్యూరిటిలరీటి ధ్రువీకరణ గుర్తింపు పరిమాణికరణ పరిశోధనకు డాక్టరేట్ ప్రధానం.




పీలేరు : పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండలంకురవపల్లి గ్రామం జి. కొత్తపల్లి, అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్కి చెందిన మంచూరి యర్రయ్య (దివంగత) కుమారుడు మంచూరి కృష్ణ మూర్తికి 2025 మే 17 శనివారం జెఎన్‌టియు అనంతపురంలో కెమిస్ట్రీలో డాక్టరేట్ (పిహెచ్‌డి) లభించింది. విశ్వవిద్యాలయం యొక్క 14వ స్నాతకోత్సవ వేడుకలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, జెఎన్‌టీయూఏ, అనంతపురం వైస్ చాన్సలర్ హెచ్. సుధర్షన్ రావు ఈ ప్రతిష్ఠాత్మక గౌరవాన్ని ఆయనకు ప్రదానం చేశారు. డాక్టర్ కృష్ణమూర్తి వాస్తవానికి 2022లో తన పిహెచ్‌డిని పూర్తి చేశారు, కానీ జార్జియా విశ్వవిద్యాలయంలో పోస్ట్‌డాక్టోరల్ పరిశోధన (పిడిఎఫ్) కొనసాగిస్తూ యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్నందున 2024 జనవరి 6న జరిగిన 13వ స్నాతకోత్సవ వేడుకలో డాక్టరేట్ పొందలేకపోయారు. ఇటీవల, ఆయన అదే విశ్వవిద్యాలయంలో తన పోస్ట్‌డాక్టోరల్ ఫెలోషిప్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. టెక్నిక్ ఉపయోగించి మూడు ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌లో జెనోటాక్సిక్ ఇంప్యూఇంప్యూరిటీలరిటీల పద్ధతి అభివృద్ధి,ధ్రువీకరణ, గుర్తింపు మరియు పరిమాణీకరణ” అనే శీర్షికతో ఆయన చేసిన పరిశోధనకు డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఈ అధ్యయనం ఔషధాలలో జెనోటాక్సిక్ మలినాలను గుర్తించడం, ఇన్-సిలికో పద్ధతుల ద్వారా వాటి సురక్షిత స్థాయిలను నిర్ణయించడం మరియు అధునాతన విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి వాటిని లెక్కించడంపై దృష్టి పెడుతుంది. అనంతపురంలోని లో విశిష్ట కెమిస్ట్రీ ప్రొఫెసర్ మరియు డైరెక్టర్ అయిన ప్రొఫెసర్ %+.ఎ%. సుబ్బారెడ్డి మార్గదర్శకత్వంలో ఆయన పరిశోధన జరిగింది. ఈ అధ్యయనానికి సంబంధించిన పది (10) పరిశోధన పత్రాలు అమెరికన్ కెమికల్ సొసైటీ (ఏసీఎస్), స్ప్రింగర్, టేలర్ %డ% ఫ్రాన్సిస్, విలే మరియు మెడికల్ గ్యాస్ రీసెర్చ్‌తో (ఎంజీఆర్) అంతర్జాతీయ పత్రికలలో ప్రచురించబడ్డాయి. డాక్టర్ కృష్ణమూర్తి తన పరిశోధనా థీసిస్‌ను తన మొత్తం కుటుంబానికి అంకితం చేశారు, తన తండ్రి యర్రయ్య మంచూరి (దివంగత) గౌరవార్థం. ఈ అద్భుతమైన విజయాన్ని పురస్కరించుకుని, ఆయన తల్లి సిద్ధమ్మబీ భార్య రాజేశ్వరిబీ కుమారుడు కేతన్ గణేష్ కుమార్తె కోషిత అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు మరియు వారి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## పద్మశాలి కల్యాణ మండపానికి బుట్టా ఫౌండేషన్ వారు రూ.4 లక్షల విలువైన జనరేటర్ విరాళం - బుట్టా శివ నీలకంఠ, విశ్వనాధ్ రమేష్ ఆధ్వర్యంలో జనరేటర్ ప్రారంభోత్సవం




ఎమ్మిగనూరు : కర్నూలు జిల్లా రాయలసీమ న్యూస్ స్థానికంగా ఉన్న పద్మశాలి కల్యాణ మండపంలో విద్యుత్ విఘ్నాలు లేకుండా కార్యాచరణ కొనసాగించేందుకు బుట్టా ఫౌండేషన్ నుండి రూ.4 లక్షల విలువైన జనరేటర్‌ను విరాళంగా అందించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ జనరేటర్‌ను బుట్టా ఫౌండేషన్ అధినేత, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు విశ్వనాధ్ రమేష్ గారు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బుట్టా శివ నీలకంఠ గారు మాట్లాడుతూ %-%“సమాజ హితం కోసం పని చేయడం మన బాధ్యత. ప్రజలకు ఉపయోగపడే స్థలాల అభివృద్ధి కోసం బుట్టా ఫౌండేషన్ తరపున విరాళాలు అందించడం గర్వంగా భావిస్తున్నాం. పద్మశాలి కళ్యాణ మండపం వంటి సామాజిక కేంద్రాలకు సాంకేతిక వసతులు కల్పించడం వల్ల ప్రజలకు నిరంతర సేవలు అందడం సాధ్యమవుతుంది” అని పేర్కొన్నారు. విశ్వనాధ్ రమేష్ గారు మాట్లాడుతూ %-% “పద్మశాలి సంఘం తరపున బుట్టా ఫౌండేషన్ అధినేతలు శ్రీ బుట్టా శివ నీలకంఠ,శ్రీమతి బుట్టా రేణుక దంపదులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పద్మశాలి సంఘం సమాజానికి అందిస్తున్న సేవల మరింత సమర్థవంతమైన నిర్వహణకు ఈ జనరేటర్ ఉపయోగపడుతుంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పట్ల చూపుతున్న నిబద్ధతకు ఇది ప్రతిరూపం” అని వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ %డ% వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్, పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్, మహబూబ్ బేగ్, వెంకటాపురం రాజు, పద్మశాలి సంఘం ట్రెజరర్ ఊరుకుంద, బౌద్ధ సంఘం అధ్యక్షులు సిపి. రంగస్వామి, ఉపాధ్యక్షులు శ్రీరాములు, ఈరన్న పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు సహకరించండి

(జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్)





నంద్యాల, : స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ కోరారు. డిఆర్ఓ ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, సిపిఎం పార్టీ ప్రతినిధి పి.నరసింహులు, బిజెపి పార్టీ ప్రతినిధి కే.చంద్రశేఖర్, టిడిపి పార్టీ ప్రతినిధి కే శివరాం రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బూతుల వారీగా ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశామని... ఈ మేరకు ఓటర్ల జాబితాలోని డెత్ ఓటర్లు, చేర్పులు, మార్పులు బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ 80 సంవత్సరాలు పైబడిన వారికి హెూం ఓటింగ్ ఎలా అవకాశం కల్పిస్తారో, అదే రీతిలో గర్భిణీ స్త్రీలకు కూడా కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కోరారు. పురుష, మహిళ ఓటర్లకు కేటాయించిన పోలింగ్ బూతుల్లో కుటుంబ సభ్యులందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిపిఆర్ఓ నంద్యాల వారి ద్వారా జారీ

## 1100లీటర్ల.నాటుసారా ఊటను. ద్వంశం చేసినఎక్చేంజ్ పోలీసులు.







ఆత్మకూరు 17 : రాజశ్రీ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సుపెరింటెండెంటు నంద్యాల వారు ఎస్ రవి కుమార్ వారి ఆదేశాల మేరకు ఆత్మకూర్ మండలము సిద్దాపురం గ్రామము ఉత్తర దిశన గల భువనాసి వంక నందు 1100 లీటర్ల నాటు సారా తయ్యారికి పనికివచ్చు ఊటను ధ్వంసంచేసి కేసు నమోదు కేసు నమోదు చేయడము జరిగినది పై దాడులలో పాల్గొన్నవారు రామాంజుల నాయక్ నందికొట్కూరు ఎక్సైజ్ సీఐ టీము, ఎస్ కిషోర్ కుమార్ ఆత్మకూరు సి ఐ టీం, నంద్యాల ఎస్ఐ టీం, నంద్యాల టీం మరియు ఫారెస్ట్ స్త్రైటింగ్ ఫోర్స్ ఆత్మకూరు తదుపరి ఎవరైనా నాటసారాయి తయారుచేసిన రవాణా చేసిన అమ్మిన మాకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరడమైనది సమాచారం కొరకు టోల్ ఫ్రీ.నో.14405, ఫోన్. 9440902585, 8328307774, 9177299067

## బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడు

రాబోయే రోజుల్లో మరెన్నో సేవలను అందిస్తాం : ట్రస్ట్ అధ్యక్షుడు శరవనన్




సత్యవేడు : బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ సంవత్సరం కాలంగా నిరుపేదలకు,వృద్ధులకు, మహిళలకు,పేద విద్యార్థులకు ఎన్నో సేవలు అందిస్తూ ఒక్క సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా శనివారం తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణం నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ట్రస్ట్ అధ్యక్షుడు శరవనన్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడు హాజరై ఆయన చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం రిబ్బన్ కత్తిరించి చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున తో కలిసి హాజరైన వారికి మామిడి పండు జ్యూస్, రస్నాను అక్కడ ప్రజలకు అందించారు . ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ సంవత్సరం కాలంగా చేస్తున్న వంటి సేవను అభినందిస్తూ రాబోయే రోజుల్లో కూడా మరెన్నో సేవలు అందించాలని ఈ చలివేంద్రం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు, ట్రస్ట్ సభ్యులను అభినందించారు.... ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ కృష్ణవేణి, ట్రస్ట్ మెంబర్ శశి, రంజిత్, కృష్ణ, మనీ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్ని పార్టీలకు అతీతంగా తిరంగా ర్యాలీ



ఆలూరు : ఆలూరు పట్టణంలో జరిగిన భారత సైనికులకు తిరంగా యాత్రలో భాగంగా శనివారం సాయంత్రం ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి విరభద్ర గౌడ్, యువ నాయకులు గిరి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ ను దిగ్విజయంగా పూర్తి చేసిన సందర్భంగా సైనిక దళాలకు మద్దతుగా ఆలూరు లో సాయిబాబ గుడి దేవాలయం నుండి. బళ్లారి. గుంతకల్ రోడ్డు చెక్ పోస్ట్ కూడలి వరకు ఘనంగా తిరంగార్యాలీ పార్టీలకు అతీతంగా దేశం కోసం మన సైనికుల కోసం నిర్వహించారు. ప్రతి ఒక్క భారతదేశ పౌరుల్ని దేశం కోసం త్యాగం చేయాలని కోరుచున్నాము. మాజీ సైనికులను సన్మానించిన వీరభద్ర గౌడ్. ఈ కార్యక్రమానికి 6.మండలాల కూటమి అభ్యర్థులు తెలుగుదేశం బీజేపీ జనసేనఅలాగే అన్ని పార్టీలకు అతీతంగాలినిర్వహించే కార్యక్రమం మ విజయవంతం అవడంతో బిజెపి జనసేన ,సీపీఎం ,సిపిఐ ,వైఎస్సార్ నాయకులు కార్యకర్తలు భారతదేశ రాష్ట్ర పౌరులందరూ మహిళ మండలి నాయకులు ,పొదుపు గ్రూపుల అందరూ అంగనవాడి కార్యకర్తలందరూ వివిధ హెూదాలో ఉన్న కార్మిక సోదరులందరికీమరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు మరియు 6.మండలాల కన్వీనర్ లు అలాగే క్లస్టర్. యూనిటీ బూత్ ఇంచార్జి లు మాజి జడ్పీటీసీ. లు సర్పంచ్ లు మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ. లు మాజి ఎంపీటీసీ లు అలాగే అన్ని కుల సంఘాల నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల ఐటీడీపి. తెలుగు యువత. టీఎన్ఎస్ఎఫ. అభిమానులు.నాయకులు కార్యకర్తలు.పాల్గొని విజవంతం చేశారు.

## ఈనెల 19 న బహిరంగ వేలం పాటలు :- ఈఓ వీరయ్య



: మండలకేంద్రమైన తుగ్గలి గ్రామంలో వెలసిన శ్రీచెన్నకేశవ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 19 వతేదిన బహిరంగ వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు పెరవలి సమూహ దేవాలయాల కార్యనిర్వాహనాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తుగ్గలి రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 767-1 లొ 6.42 ఎకరాలు, సర్వే నెంబర్ 767-2 లొ 1.54 ఎకరాలు, సర్వే నెంబర్ 801 లొ 8.57 ఎకరాలు, సర్వే నెంబర్ 13 లొ 20.72 ఎకరాలు, సర్వే నెంబర్ 578-2 లొ 27.02 ఎకరాలు కౌలు కి ఇచ్చేందుకు హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టం 30/87 ప్రకారం బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంపాట లొ పాల్గొనే రైతులు హిందువులై ఉండాలని, ఐదు వేల రూపాయలు డిపాజిట్ చేయాలని తెలిపారు. దేవస్థానం కి బకాయి ఉన్నవారు, దేవస్థానం పై దావాలు వేసిన వారు వేలంపాట లొ పాల్గొనరాదని ఆయన తెలిపారు. బహిరంగ వేలంపాటలొ ఏడాది కౌలుకి పాట ఉంటుందని, కౌలు కాలం మూడు సంవత్సరాలని ఆయన తెలిపారు. హెచ్చు పాటదారుడు వేలంపాట ముగిసిన వెంటనే మొత్తం చెల్లించి రసీదు పొందాలని, లేని యెడల అపరాధము కింద డిపాజిట్ ను దేవస్థానం కి జమ చేస్తామన్నారు. కౌలు దారుడు ప్రతి సంవత్సరం మార్చి నెలలో కౌలు చెల్లించి పొలం సాగుచేసుకోవాలని ఆయన తెలిపారు. హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనల మేరకు కౌలు దారులు నడుచుకోవాలని, అతిక్రమించిన కౌలు రద్దు పరచి, తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆసక్తి గల రైతులు బహిరంగ వేలంపాట లొ పాల్గొనాలని ఆయన తెలిపారు.

## మజ్జిగ పంపిణీ చేస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు,కొమ్మలపాటి శ్రీధర్.



పెదకూరపాడు :: వేసవిలో చలివేంద్రంతో పాటు మజ్జిగను కూడా పాదాచారులకు, వాహనదారులకు అందించటం అభినందనీయమని టిడిపి జిల్లా అధ్యక్షులు పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన చైతన్య సమితి ఆధ్వర్యంలో రేపల్లెకు చెందిన కంచర్ల శౌరిబాబు ఏడవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో శనివారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొమ్మాలపాటి శ్రీధర్ ప్రారంభించారు. వేసవికాలంలో ప్రజలు ఇంటి నుండి బయటకు రావాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ తాము చేస్తున్న కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అర్థిమళ్ల రమేష్,75 తాళ్లురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉడుముల వెలుగొండారెడ్డి,మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామగోపాలరావు, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు,డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు,నియోజకవర్గ తెలుగు యువత నాయకులు మక్కెనసాగర్,షేక్ నన్నేమియా షేక్ మస్తాన్ షరీఫ్ షేక్ అజ్మల్లా,జన చైతన్య సమితి ఉపాధ్యక్షులు జొన్నల రామిరెడ్డి,నిర్వాహకులు అన్నవరపు స్టాలిన్ బాబు,షేక్ లియాఖత్ ఆలి తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా 8 వందల మందికి మజ్జిగ పంపిణీ నిర్వహించారు.

## రైతులకు సబ్సిడీతో పశువుల దాణా, పశుగ్రాస విత్తనాలు పంపిణీ






: విడపనకల్లు మండలం కేంద్రంలో పశు వైద్యశాల వద్ద రైతులకు 50% సబ్సిడీపై పశువుల దాణా, 70% సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేశారు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్. తెలుగు దేశం పార్టీ నాయకులు హనుమంతు సినిమా రామాంజనేయులు పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేంకటేషులు మండల పశు వైద్యాధికారి నరేష్ పాల్గొన్నారు. రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యమని వారు తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

## బీపీ తగ్గించుకుందాం!

ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు పది లక్షల మరణాలకు అధిక రక్తపోటే ప్రధాన కారణమవుతోంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ విషాదాన్ని నియంత్రించడం సాధ్యమే. దీనిపై అందరికీ అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 17న అధిక రక్తపోటుపై అవగాహన దినోత్సవం నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు పది లక్షల మరణాలకు అధిక రక్తపోటే ప్రధాన కారణమవుతోంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ విషాదాన్ని నియంత్రించడం సాధ్యమే. దీనిపై అందరికీ అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 17న అధిక రక్తపోటుపై అవగాహన దినోత్సవం నిర్వహిస్తోంది. ‘మీ రక్తపోటును కచ్చితంగా కొలవండి, నియంత్రించండి, ఎక్కువకాలం జీవించండి’ అంటూ ఆ సంస్థ పిలుపిస్తోంది. అసాంక్రమిక వ్యాధులు విజృంభిస్తుండటం వల్ల చాలామంది శాశ్వత వైకల్యానికీ, అకాల మరణానికీ గురవుతున్నారు. చాపకింద నీరులా ప్రపంచాన్ని చుట్టుముడుతున్న ఈ సమస్య యావత్ మానవాళికి పెను సవాలు విసురుతోంది. ఒకప్పుడు అతిసార, నిమోనియా వంటి రుగ్మతలే ఎక్కువ. వాటిపై విజయం సాధించేలోపే అసాంక్రమిక వ్యాధులు విపత్తులా ముంచుకొచ్చాయి. 2030 నాటికల్లా హృద్రోగాలు, క్యాన్సర్లు, మధుమేహం, అధిక రక్తపోటు, శ్వాసకోశ సమస్యల వల్ల కలిగే మరణాలను మూడో వంతుకు తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) నిర్దేశించింది. పొగాకు వినియోగాన్ని 30శాతం, మద్యపానాన్ని 20శాతం, ఉప్పు వాడకాన్ని 10శాతం మేర తగ్గించాలంటూ ప్రభుత్వాలకు సూచిస్తోంది. ప్రజలంతా వ్యాయామం, శారీరక శ్రమను అలవాటు చేసుకోవాలనీ హితవు పలుకుతోంది. ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహించడంతో పాటు అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయ సమస్యలను 25శాతం మేర తగ్గించే చర్యలు చేపట్టాలని డబ్ల్యూహెచ్‌వో పదేపదే చెబుతోంది. అందుకు అవసరమయ్యే ప్రాథమిక పరికరాలను, జనరిక్ మందులను ఉచితంగా లేదా సరసమైన ధరలకు అందరికీ అందుబాటులో ఉంచాలని సభ్యదేశాలకు దిశా నిర్దేశం చేస్తోంది.

### కొందరిలోనే నియంత్రణ

ప్రపంచంలో ఏటా లక్షల మందిని పొట్టనపెట్టుకుంటున్న అధిక రక్తపోటు- ఎన్నో యుద్ధాలకన్నా ప్రమాదకరమైనది. గత మూడు దశాబ్దాలలో హైబీపీ బాధితుల సంఖ్య 65కోట్ల నుంచి 130 కోట్లకు పెరిగింది. జీవనశైలి గాడి తప్పడం, జీవక్రియలు సరిగా లేకపోవడం, ప్రవర్తనా లోపాలు, పర్యావరణ సమస్యలు ఇందుకు కారణమవుతున్నాయి. డబ్ల్యూహెచ్‌వో-2023 నివేదిక ప్రకారం, 30-79 ఏళ్ల వయస్కుల్లో అధిక రక్తపోటు బాధితులు 31శాతం మంది ఉన్నారు. అయితే, వారిలో కేవలం నలభై శాతం మందిలోనే వ్యాధిని నిర్ధారించగా, ముప్పై శాతం మందే చికిత్స తీసుకుంటున్నారు. చివరికి కేవలం పదిహేను శాతం మందిలోనే రక్తపోటు 140/90 కన్నా తక్కువగా ఉంటోంది. ఈ నియంత్రణ రేటుని కనీసం యాభై శాతానికి పెంచాలంటే మరో ఆరు కోట్ల మందికి సమర్థ చికిత్సలు అవసరమవుతాయి. ఈ లెక్క తప్పకూడదంటే రక్తపోటును కచ్చితంగా నిర్ధారించే బీపీ యంత్రాలను సమకూర్చాలి. ఫలితాన్ని డెసిమల్‌కు మార్చే రౌండప్ పద్ధతిని అనుసరించాలి. 4-5 పాయింట్లు ఎక్కువ ఉంటే ఫర్వాలేదనే ఉదాసీనత ఎంతమాత్రం పనికిరాదు. డబ్ల్యూహెచ్‌వో పిలుపునకు ముందుగానే స్పందించిన ఇండియా- 2017లో భారతీయ అధిక రక్తపోటు నియంత్రణ కార్యక్రమాన్ని(ఐహెచ్‌సీఐని) దశలవారీగా తీసుకొచ్చింది. అయిదు రాష్ట్రాల్లోని 26 జిల్లాల్లో ప్రారంభించిన ఈ కార్యక్రమం నేడు 26 రాష్ట్రాల్లోని 104 జిల్లాల్లో 15వేలకు పైగా ఆరోగ్య కేంద్రాల్లో అమలవుతోంది. అసాంక్రమిక వ్యాధులతో సంభవించే మరణాలను 2025 నాటికి 25శాతం మేర తగ్గించాలనేది(25/25) దీని లక్ష్యం. కొవిడ్ వల్ల ఈ కార్యక్రమానికి కొంత అంతరాయం కలిగింది కాబట్టి, లక్ష్యం చేరుకోవడానికి ఇంకొంత సమయం పట్టవచ్చని 2021 నాటి మధ్యంతర ఫలితాలు సూచిస్తున్నాయి. ఆ ఏడాది డిసెంబరు నాటికి అంచనా వేసిన రోగుల్లో అయిదో వంతు(దాదాపు 21లక్షల మంది) మాత్రమే పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ విషయంలో మహారాష్ట్ర, కేరళలు వరసగా 27, 22శాతాలతో అగ్రస్థానంలో నిలుస్తున్నాయి. తొలిదశలోనే కార్యక్రమం ప్రారంభమైన తెలంగాణలో ఇంకా 18.7శాతమే నమోదయ్యారు. కానీ, వీరిలో దాదాపు సగం మందిలో రక్తపోటు నియంత్రణలోనే ఉండటం విశేషం. వ్యవస్థీకృత కార్యక్రమాలతోనే హైబీపీ ఎక్కువగా నియంత్రణలో ఉంటోందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రైవేటు, వ్యక్తిగత సంరక్షణలో ఈ నియంత్రణ 44శాతంగానే ఉంటోంది. ప్రభుత్వ, సంస్థాగత ఆరోగ్య కేంద్రాల్లో ఇది 55శాతం! ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మూడు నెలలకు సరిపడా ప్రొటోకాల్ నిర్ధారిత ఔషధాలు ఇవ్వటంతోపాటు వాటిని ప్రతిరోజు వాడాల్సిన ఆవశ్యకత, జీవనశైలిలో మార్పుల గురించి బిహేవియర్ థెరపీ కౌన్సెలింగ్ ఉంటుంది. మూడు నెలలకు ఒకసారి వారు విధిగా ఆస్పత్రికి రావాల్సి వస్తుంది. ఒకవేళ ఎవరైనా రాకపోతే, వారిని ‘మిస్డ్‌లిస్ట్’లో ఉంచి ఫాలోఅప్ చేస్తారు. ఈ తరహాలోనే మరో 2.5కోట్ల మందిలో రక్తపోటును అదుపులో ఉంచగలిగితే రాబోయే పదేళ్లలో అయిదు లక్షల హృదయ సంబంధిత మరణాలను నివారించడం సాధ్యపడుతుంది.

### జీవనశైలి మారితేనే...

ఐహెచ్‌సీఐ కింద ఒక రోగికి సగటున ఏడాదికి 200 రూపాయలకంటే తక్కువే ఖర్చవుతోంది. మనిషి ప్రాణాలకు విలువ కట్టగలమా? లక్షల మందిని ఆరోగ్యవంతులను చేసినప్పుడు వారు తమ శ్రమశక్తి ద్వారా దేశానికి ఎంత సంపద చేకూరుస్తారో పరిగణనలోకి తీసుకుంటే- అధిక రక్తపోటు నియంత్రణకు వెచ్చించే ఖర్చు చాలా తక్కువే అవుతుంది. ఈ అధిక రక్తపోటు నియంత్రణ కార్యక్రమం అనేక సవాళ్లతో కూడుకుని ఉంది. దీన్ని విజయవంతం చేయాలంటే కిందిస్థాయి ఆరోగ్య కార్యకర్త నుంచి కార్యదర్శి స్థాయి వరకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి. ప్రతి ఆరోగ్య కేంద్రంలో కనీసం ఆరు నెలలకు సరిపడే ఔషధాలను నిల్వ ఉంచాలి.

# సంబరంగా జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవం

**కులపతి హోదాలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్..**

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి**

**విద్యార్థులు సమాజం, ప్రకృతి పట్ల బాధ్యతను విస్మరించరాదు**

**వ్యక్తిగత లాభం కోసం కాకుండా సమాజోద్ధరణకై విద్యను ఉపయోగించాలి**

**ఆవిష్కరణ ఫలాలు అట్టడుగు స్థాయి వరకు చేరాలి**

**రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్**

అనంతపురం, : అనంతపురం నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ)లో శనివారం 14వ స్నాతకోత్సవం కార్యక్రమం సంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కులపతి హోదాలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. ముందుగా జేఎన్టీయూ ఆర్ట్స్ కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ కు జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు, యూనివర్సిటీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. తదనంతరం ఆడిటోరియంలో 14వ స్నాతకోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.హెచ్.సుదర్శనరావు జేఎన్టీయూ ప్రగతి నివేదికను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐఐటీ కాన్పూర్ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ ప్రొ.ఎంఆర్. మాధవ్ (రిటైర్డ్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ సెక్రెటరీ డా.ఎం.జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తదితరులు పాల్గొన్నారు. తర్వాత హైదరాబాద్ లారెన్స్ ల్యాబ్స్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.సత్యనారాయణ చావకు గౌరవ డాక్టరేట్ ను రాష్ట్ర గవర్నర్ ప్రదానం చేశారు. అనంతరం 41 మందికి బంగారు పథకాలను గవర్నర్ అందజేశారు. అందులో పూజిత్ కుమార్ రెడ్డి అత్యధికంగా ఆరు బంగారు పథకాలు, విద్యార్థిని సుప్రజా నాలుగు బంగారు పతకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ) 14వ స్నాతకోత్సవానికి జరుగుతున్నటువంటి శుభసందర్భంలో, విజ్ఞానం, ఆవిష్కరణల సాధనలో అతిముఖ్యమైన, మనమంతా గర్వించదగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉంది. జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ - అనంతపురం ఛాన్సలర్‌గా, వర్తమాన ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, భావి పారిశ్రామికవేత్తలు మరియు నాయకులతో కూడిన ఈ సభను ఉద్దేశించి మీ ముందు నిలబడి ప్రసంగించడం గర్వంగా భావిస్తున్నాను. నేటి స్నాతకోత్సవం అకడమిక్ విజయాన్ని సాధించడానికి విద్యార్థులు చేస్తున్న ప్రయత్నాలకు నిదర్శనం. శాస్త్రీయ మరియు సాంకేతిక సవాళ్లను కొనసాగించే మీ సామర్థ్యం మీ మానసిక సామర్థ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా జ్ఞాన సముపార్జన మరియు అభివృద్ధికి దోహదపడింది. మీ విజయాలు, మీ స్వంత సామర్థ్యాలను మాత్రమే కాకుండా, సహాయక తల్లిదండ్రులు, సలహాదారులు మరియు స్నేహితుల ప్రభావాన్ని కూడా ప్రతిబింబిస్తాయి.జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ మరియు ఫార్మసీలలో అసాధారణమైన విద్యను అందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమ సాంకేతిక విశ్వవిద్యాలయంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. అనంతపురం, శ్రీ సత్యసాయి, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్య జిల్లాలను కవర్ చేస్తూ, జేఎన్టీయూ అనంతపురం స్థానిక యువతకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చింది. 2008లో ప్రారంభమైనప్పటి నుండి జేఎన్టీయూ అత్యుత్తమ సాంకేతిక విద్యను అందించడంలో నైపుణ్యం కోసం ప్రయత్నిస్తూనే ఉంది.సామాజిక సమ్మిళితత, సాంకేతిక పురోగతి, దృఢమైన పాలన మరియు స్థిరమైన అభివృద్ధి. ప్రతి పౌరుడు నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మరియు గౌరవప్రదమైన జీవితాన్ని పొందగల భారతదేశాన్ని ఇది ఊహించింది. వికసిత్ భారత్ చొరవ భారతదేశాన్ని స్వావలంబన- ఆత్మనిర్భర్ భారత్‌గా మార్చాలని నొక్కి చెబుతుంది, అదే సమయంలో ప్రపంచ వేదికపై కూడా ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఈ దృక్పథాన్ని సాధించడానికి, ప్రభుత్వం మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, పునరుత్పాదక ఇంధనం, స్టార్టప్‌లు, విద్య, ఆరోగ్యం మరియు నైపుణ్యాభివృద్ధి వంటి వివిధ రంగాలలో అనేక కార్యక్రమాలను ప్రారంభించింది. పౌరులు, విద్యార్థులు, యువత మరియు అన్ని సంస్థలను ఈ కల కోసం చురుకుగా సహకరించడానికి ప్రోత్సహించే విధానం భాగస్వామ్యమైనది.ఆంధ్రప్రదేశ్‌లో, కేంద్ర మరియు రాష్ట్ర నేతృత్వంలోని రెండు కార్యక్రమాల ద్వారా వికసిత్ భారత్ విజన్ బలంగా అమలు చేయబడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తన సంక్షేమం, అభివృద్ధి మరియు విద్యా విధానాలను జాతీయ ఫ్రేమ్‌వర్క్‌లతో అనుసంధానించింది. పీఎం గతి శక్తి, పీఎం విశ్వకర్మ యోజన, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ మరియు అమృత్‌సరోవర్ ప్రాజెక్టులు వంటి అనేక ప్రధాన జాతీయ కార్యక్రమాలు రాష్ట్ర స్థాయిలో సమర్థవంతంగా స్వీకరించబడ్డాయి మరియు అమలు చేయబడ్డాయి.ఆంధ్రప్రదేశ్ తన సౌర మరియు పవన శక్తి సామర్థ్యాలను అనంతపురం మరియు కడప జిల్లాల్లో ప్రాజెక్టుల ద్వారా వేగంగా విస్తరింపజేస్తోంది. సుస్థిర ఇంధనంపై వికసిత్ భారత్‌కు ప్రాధాన్యత ఇస్తోంది. పారిశ్రామికీకరణ మరియు మెరుగైన కనెక్టివిటీని పెంచడానికి విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్ మరియు భారతమాల పరియోజన వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులు జరుగుతున్నాయి. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ యువతలో ఉపాధి నైపుణ్యాలను మెరుగుపరచడానికి



మెగా జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు మరియు ప్రైవేట్ పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. ఎన్టీఆర్ వైద్య సేవ వంటి ప్రజారోగ్య పథకాలు ఆయుష్మాన్ భారత్ దృష్టిని పూర్తి చేస్తాయి, లక్షలాది మందికి అందుబాటు ధరలో ఆరోగ్య సంరక్షణను అందజేస్తాయి. ఈ కార్యక్రమాల ద్వారా, 2047 నాటికి వికసిత్ భారత్-అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క పెద్ద లక్ష్యానికి దోహదం చేయడానికి ఆంధ్రప్రదేశ్ గణనీయమైన ప్రగతిని సాధిస్తోంది. జేఎన్టీయూ అనంతపురం రాష్ట్ర ప్రభుత్వంతో అనుసం ధానించబడిన వివిధ చర్యలను అమలు చేయడం ద్వారా వికసిత్ భారత్‌కు అపారమైన సహకారం, చొరవ అందిస్తోంది.స్వర్ణ ఆంధ్ర 2047 అనేది వికసిత్ భారత్ యొక్క జాతీయ మిషన్‌ను పూర్తి చేసే రాష్ట్ర స్వంత విజన్. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా మరియు పెట్టుబడులకు ప్రాధాన్యతనిచ్చే గమ్యస్థానంగా భావించే



జేఎన్టీయూ అనంతపురం చర్యలు ప్రారంభించిందని తెలిసి సంతోషిస్తున్నాను.ఇతర దేశాల్లోని ప్రఖ్యాత సంస్థలతో సహకారం ద్వారా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు అంతర్జాతీయ గుర్తింపు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆకాంక్షిస్తోంది. మొత్తంమీద, ఆంధ్రప్రదేశ్ ఒక డైనమిక్, సమ్మిళితమైన మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉన్నత విద్యా వ్యవస్థను నిర్మించడానికి చురుకుగా పనిచేస్తోంది, ఇది విద్యార్థులు వికసిత్ భారత్ మరియు స్వర్ణ ఆంధ్ర 2047 కు దోహదపడేలా చేస్తుంది.మీలో కొందరు వ్యవస్థాపకులుగా మీ స్వంత మార్గాన్ని రూపొందించుకోవడానికి మొగ్గు చూపవచ్చు. భారతదేశానికి అవసరమైన స్ఫూర్తి అదే. మనది ఆవిష్కర్తల దేశం - 5వ శతాబ్దంలో ఆర్యభట్ట 'జీరో' ఆవిష్కరణ నుండి 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి గెలుచుకున్న మొదటి ఆసియన్ అయిన సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ వరకు.



ప్రయాణం ఒకే అడుగుతోనే ప్రారంభమవుతుంది" అనే సామెత చెప్పినట్లుగా. అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోండి, మీ ఆలోచనలను నమ్మండి మరియు మీపై నమ్మకం ఉంచండి.ప్రియమైన విద్యార్థులారా, మనం ఇప్పుడు అల్, మెషిన్ లెర్నింగ్ మరియు ఆటోమేషన్ ద్వారా నడిచే నాల్గవ పారిశ్రామిక విప్లవంలో ఉన్నాము. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పురోగతికి అనుగుణంగా ఉండటానికి, విద్యార్థులు సంబంధిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలి.తాజా పరిణామాల గురించి తెలుసుకోవడం మరియు ఆల్-పవర్డ్ లెర్నింగ్ టూల్స్‌ను స్వీకరించడం. అందువల్ల, నిరంతర నైపుణ్య అభివృద్ధి విజయానికి కీలకం. జేఎన్టీయూ అనంతపురం నినాదాన్ని గుర్తుచేసుకుందాం -"యోగ కర్మసు కౌశలం," భగవద్గీత నుండి, అర్థం - యోగా అంటే చర్యలో నైపుణ్యం. ఇది బుద్ధిపూర్వకంగా మరియు ఖచ్చితత్వంతో చర్యలను



భావనను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ యొక్క రోడ్‌మ్యాప్,. స్వర్ణ ఆంధ్రలో విద్య ఒక ప్రధాన స్తంభం, నైపుణ్యాభివృద్ధి కళాశాలలు, ఎక్సలెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో మరియు విశ్వవిద్యాలయ స్థాయిలో పరిశోధన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో పెట్టుబడులు పెట్టబడుతున్నాయి.స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్, గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడాన్ని నిర్ధారిస్తూ, సమ్మిళిత అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. పునరుత్పాదక ఇంధన పార్కులు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ క్లస్టర్లు మరియు సహజ వనరుల పరిరక్షణ వంటి గ్రీన్ ఎకానమీ చొరవలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. ఈ చొరవల ద్వారా, ఆంధ్రప్రదేశ్ ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో తనను తాను సమలేఖనం చేసుకుంటూ, వృద్ధి సమానంగా మరియు పర్యావరణ అనుకూలంగా ఉండేలా చూసుకుంటోంది. స్వర్ణ ఆంధ్ర 2047 అనేది ఒక స్థిరమైన, సంపన్నమైన మరియు ప్రగతిశీల రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రజా-కేంద్రీకృత దృష్టి పెడుతున్నాయి.21వ శతాబ్దపు సవాళ్లు మరియు అవకాశాలకు యువతను సిద్ధం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నత విద్యా సంస్కరణలపై బలమైన ప్రాధాన్యతనిస్తోంది. జాతీయ విద్యా విధానం ) 2020 అమలు ఒక ప్రధాన చొరవ, ఇది కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో నాలుగు సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు, సౌకర్యవంతమైన ప్రవేశ మరియు నిష్క్రమణ ఎంపికలు, బహుళ-క్రమశిక్షణా కోర్సులు మరియు ఎంపిక-ఆధారిత క్రెడిట్ వ్యవస్థలను ప్రవేశపెట్టింది. దృష్టి రొటీన్ లెర్నింగ్ నుండి నైపుణ్య అభివృద్ధి, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత మరియు ఆవిష్కరణలపై మళ్లింది. జేఎన్టీయూ-అనంతపురం ఇప్పటికే ఏన్ ఈ పి 2020 సిఫార్సులను అమలు చేసిందని మరియు దాని ప్రయోజనాలను పొందుతోందని తెలుసుకుని సంతోషిస్తున్నానన్నారు.రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలలో నైపుణ్యాభివృద్ధి కళాశాలల స్థాపన, విద్యార్థులకు పరిశ్రమ-సంబంధిత వృత్తి శిక్షణ మరియు ఉపాధి నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఏపీ ఎస్ ఎస్ డి సి కింద, లక్షలాది మంది విద్యార్థులు ఇప్పటికే ఐటి , ఎలక్ట్రానిక్స్, తయారీ, ఆరోగ్య సంరక్షణ మరియు సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణ పొందారు. కళాశాలల మౌలిక సదుపాయాల ఆధునీకరణ, మెరుగైన తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, హాస్టళ్లు మరియు డిజిటల్ అభ్యాస సౌకర్యాలను నిర్ధారించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రారంభించింది.భారతదేశ జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ అనే క్వాంటం కంప్యూటింగ్ హబ్‌ను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళికలు ప్రకటించింది. భారతదేశంలో క్వాంటం టెక్నాలజీ పరిశోధన మరియు అభివృద్ధికి రాష్ట్రాన్ని ప్రముఖ కేంద్రంగా స్థాపించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం ఈ చొరవ ఉద్దేశించబడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవలో భాగం కావడానికి, రాబోయే విద్యా సంవత్సరం నుండి క్వాంటం కంప్యూటింగ్‌లో మైనర్ డిగ్రీని అందించడానికి



వ్యవస్థాపకత అంటే వ్యాపారాలను ప్రారంభించడం మాత్రమే కాదుబీ ఇది సమస్యలను గుర్తించడం మరియు పరిష్కారాలను కనుగొనడం గురించి. ఈ విషయంలో, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అమరావతిలో హబ్-అండ్-స్పోక్ మోడల్ కింద స్థాపించబడింది, అనంతపురమును ప్రతినిధిగా ఉంచారు. ప్రారంభంలో, ఈ కేంద్రం అనంతపురంలోని జెఎన్‌టియుఎలో ఏర్పాటు



చేయబడింది, జెఎన్‌టియుఎ నాలెడ్జ్ పార్ట్‌నర్‌లలో ఒకటిగా పనిచేస్తుంది.మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకసారి చెప్పినట్లుగా, "స్టార్టప్ ఒక సామాజిక సంస్కృతిగా మారింది మరియు సామాజిక సంస్కృతిని ఎవరూ ఆపలేరు." స్టార్టప్‌లు ఇంక్యుబేషన్ సెంటర్లు, పాఠశాలలు మరియు కళాశాలలను సందర్శించడం ద్వారా స్టార్టప్ రంగంలో ముందుకు రావడానికి వ్యక్తులు మరియు సంస్థలకు మద్దతు ఇవ్వడం ద్వారా సమాజానికి తిరిగి ఇవ్వాలని ప్రధానమంత్రి స్టార్టప్‌లను కోరారు మరియు వారి అంతర్దృష్టులను విద్యార్థులతో పంచుకున్నారు. జేఎన్టీయూ అనంతపురం మన రాష్ట్రంలో ఉద్భవించే స్టార్టప్‌లతో సంభాషించడం ద్వారా ఈ దిశలో నాయకత్వం వహించాలి.మన గ్రామీణ ప్రకృతి దృశ్యాలు, టైర్-2 మరియు టైర్-3 నగరాలు మరియు తక్కువ సేవలు అందిస్తున్న సమాజాలలో అవకాశాల కోసం వెతకమని నేను మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను. సాంకేతికత ఒక శక్తివంతమైన శక్తివంతం. దానిని సానుభూతితో కలిపితే, మీరు జీవితాలను మార్చే స్థిరమైన సంస్థలను నిర్మిస్తారు. నేను భారతరత్న డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం, దార్శనిక శాస్త్రవేత్త, మన భారత మాజీ రాష్ట్రపతి గారి మాటలను ఉటంకించాలనుకుంటున్నాన"కలలు కనండి, కలలు కనండి. కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయి మరియు ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి."జెఎన్టియు అనంతపురం, దాని ఇంక్యుబేషన్ సెంటర్లు మరియు ఇన్నోవేషన్ సెల్స్ ద్వారా, విద్యార్థులను వినియోగించుకుని అనుసరించడం కంటే సృష్టించి, నడిపించమని ప్రోత్సహిస్తుంది. ఈ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించుకోవాలని, మార్గదర్శకులతో నెట్‌వర్క్ చేయాలని మరియు ఆ మొదటి అడుగు వేయాలని నేను మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను. "వెయ్యి మైళ్ల



చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. మీరు సాఫ్ట్‌వేర్‌ను కోడింగ్ చేస్తున్నా, ప్లాంట్‌ను నిర్వహిస్తున్నా, పాఠశాలలో బోధించినా లేదా మీ స్వంత కంపెనీని నడుపుతున్నా, మీరు చేసే ఏ పనిలోనైనా రాణించండి. భవిష్యత్తుకు నిరోధకమైన, సమస్య పరిష్కారం, విశ్లేషణాత్మక ఆలోచన, భావోద్వేగ స్థితిస్థాపకత, సాంస్కృతిక కమ్యూనికేషన్ మరియు డిజిటల్ అక్షరాస్యత వంటి నైపుణ్యాలను పెంపొందించుకోండి. సమాజం పట్ల, ప్రకృతి పట్ల మనకున్న బాధ్యతను మనం మరచిపోకూడదు. నిజమైన విద్య కేవలం వ్యక్తిగత లాభం గురించి కాదు, సామూహిక ఉద్ధరణ గురించి.గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకసారి చెప్పినట్లుగా "అత్యున్నత విద్య అంటే మనకు సమాచారాన్ని అందించడమే కాదు, మన జీవితాన్ని సమస్త ఉనికితో సామరస్యంగా మార్చేది"అని అన్నారు.మీ అభ్యాసం సమాజ భాగస్వామ్యంగా మారనివ్వండి. గ్రామీణ భారతదేశం కోసం స్వచ్ఛందంగా ముందుకు సాగండి మరియు ఆవిష్కరణలు చేయండి మరియు స్థిరమైన పరిష్కారాలను నిర్మించండి. ఈ గ్రామాల భూమిలో, మీ ప్రభావం కార్పొరేట్ బోర్డు గదులను దాటి అట్టడుగు స్థాయి వరకు చేరుకోవాలి.గొప్ప తత్వవేత్త, విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి భరతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ ఒకసారి ఇలా అన్నారు "చీమను చూసి క్రమశిక్షణను నేర్చుకో, భూమిని చూసి ఓర్పును నేర్చుకో, చెట్టును చూసి ఎదుగుదల నేర్చుకో, ఉపాధ్యాయుని చూసి సుగుణాలను నేర్చుకో" అని అన్నారని గుర్తు చేశారు.మనం తెలివైన గ్రాడ్యుయేట్లను మాత్రమే కాకుండా కరుణ, పౌర భావం మరియు జ్ఞానంతో నిండిన మంచి మానవులను తయారు చేయాలి. మన గ్రాడ్యుయేట్లు ఆవిష్కరణ మరియు సమ్మిళితత్వం రెండింటిలోనూ విజేతలుగా ఎదగాలి.ముగింపులో, మీలో ప్రతి ఒక్కరి జీవితం ఒక ఉద్దేశ్యం, శాంతి మరియు శ్రేయస్సుతో నిండి ఉండాలని నేను కోరుకుంటున్నాను. మీ కోరికలను సాధించడంలో నిర్భయంగా ఉండండి మరియు ఏ వైఫల్యం మిమ్మల్ని నిరుత్సాహపరచనివ్వకండి మరియు ఏ విజయం మిమ్మల్ని సంతృప్తి చెందనివ్వకండి.ప్రపంచం మీ ఆలోచనలు, మీ నాయకత్వం, మీ కరుణ కోసం ఎదురు చూస్తోంది. ధైర్యంగా అడుగు పెట్టండి, వినయంతో ముందుకు సాగండి మరియు జేఎన్టీయూ అనంతపురం వారసత్వాన్ని గర్వంగా ముందుకు తీసుకెళ్లండి. ఈ స్నాతకోత్సవంలో డిగ్రీపట్టాలు అందుకున్న విద్యార్థులు అందరికి మరోసారి అభినందనలు తెలిపారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ ను శాలువాతో సత్కరించి మెమెంటోని వైస్ ఛాన్సలర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు, జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య, ఎంఎల్సి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డా.పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీవో కేశవ నాయుడు, యూనివర్సిటీ అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, జేఎన్టీయూ పరిధిలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థినీవిద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.







# సైనికుల శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుద్దాం

**దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు సెల్యూట్**

**రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్.**

**మన సైనికులకు అండగా ఉందాం**

**రాష్ట్ర వైద్య శాఖ మంత్రివర్యులు వై.సత్య కుమార్ యాదవ్.**

అనంతపురము, : సైనికుల శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుద్దామని రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తెలుపుతూ తిరంగా యాత్ర నిర్వహించారు. శనివారం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రౌండ్స్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు నిర్వహించిన తిరంగా యాత్రను రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర వైద్య శాఖ మంత్రివర్యులు వై.సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. మంత్రులతోపాటు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ నారాయన్ శర్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ సైనికులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, అన్ని వర్గాల నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, టీచర్లు, పోలీసులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్, తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..సరిహద్దుల్లో ప్రాణాలను వడ్డేసి నిలిచిన సైనికులకు, సైనిక శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుస్తూ దేశం మొత్తం మీద జరుగుతున్నటువంటి తరంగా యాత్రలో భాగంగా ఈరోజు నా అనంతపురం జిల్లాలో హాజరైన వేలాదిమందిక్ హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతున్నామన్నారు. దేశం ఒక్కటే అన్నటువంటిది మన గుండెచప్పుడని ఈరోజు అర్థం అవుతుందన్నారు. ఇంత ఉదయాన్నే వేలమంది ఇక్కడ హాజరయ్యారంటే దేశభక్తి ప్రతి గుండె చప్పుడుగా మారింది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరంలేదన్నారు. మొన్నటి దాకా సైన్యంలో పనిచేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా వాసి అయిన ఎం.మురళి నాయక్ ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగిందని, వారు మన రక్షణ కోసం చేసినటువంటి త్యాగాలకు బాసటగా నిలవాలన్నారు. త్రివిధ దళాలకు సంబంధించిన సైన్యానికి మద్దతుగా ఈ దేశం మీ వెనకాలే ఉందని, దేశం కోసం మీరు చేస్తున్న త్యాగాలకు దేశం గుర్తిస్తున్నదని మేము మీకోసం సెల్యూట్ చేస్తున్నామన్నారు. ఈ భారతదేశం మొత్తం మీ వెనకాలే నడుస్తామని చెప్పడానికి మద్దతుగా పెట్టినటువంటి ఈ కార్యక్రమానికి నడిపిస్తున్నటువంటి నరేంద్ర మోడీ నాయకత్వం తోడుగా నడవడానికి జరుగుతున్నటువంటి ఈ తరంగా యాత్రలో మనమంతా భాగస్వాములు అయినందుకు ఈ రోజున గర్విస్తున్నామని అన్నారు.రాష్ట్ర వైద్య శాఖ మంత్రివర్యులు వై.సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మన సైనికులకు అండగా ఉందామన్నారు. పహాల్గం ఉగ్రదాడిలో అమాయక పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మందిని హతమార్చడం జరిగిందని, ఇందుకు దేశమంతా బరువెక్కింది, ప్రతి భారతీయుడు కళ్ళు ఎరుపెక్కాయన్నారు. మనందరి మనోభావాలకి ఆకాంక్షలకి అనుగుణంగా మన సైన్యం సమర్థ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పాకిస్తాన్ వారికి సమాధానం గట్టిగా చెప్పిందని, దేశంలో అమాయకులపై దొంగ చాటుగా దెబ్బతీస్తే మనం ముందుగానే వారికి చెప్పి ఆ ఉగ్రవాద శిబిరాలపై దాడిలు చేసి పాకిస్తాన్ పౌరులకి ఎలాంటి గాయం కాకుండా కేవలం ఉగ్రవాదులు, ఉగ్రవాద శిబిరాలయాలే లక్ష్యం చేసుకుంటూ మన సైన్యం ధ్వంసం చేసిందని తెలిపారు. మొత్తం ప్రపంచం యావత్తు మన దేశ సైన్యం శక్తి సామర్థ్యాలపై ఆశ్చర్యం పొందే విధంగా చేసిందని, ప్రతి భారతీయ పౌరులను తలెత్తుకునే విధంగా మన సైన్యం చేశారన్నారు. మన ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ఒక సైనికుడు మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం, వారి అంత్రక్రియలకు మనమంతా పాల్గొనడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబాలను వారి ఊరుని వదిలి అనేక ప్రతికూల పరిస్థితుల్లో సరిహద్దుల్లో మనమంతా సురక్షితంగా ఉండాలని ప్రాణాలను ఎదురొడ్డి పోరాడుతున్న మన సైనికులు అందరికీ మన మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని, ఇవాళ మన దేశంలో ప్రతి ఒక్క పౌరుడు రాజకీయాలకతీతంగా, మతాలకతీతంగా జరుగుతున్న తిరంగా యాత్రలో జాతీయ పతాకాన్ని భుజాన వేసుకుని సైనికులు అండగా నిలబడడం, మన సైనికుల వెంట ఇన్ని వేల కోట్ల మంది ఉన్నారని ఒక సందేశాన్ని పంపడం జరిగిందన్నారు. విభిన్న సంస్కృతులు, విభిన్న భాషలు, రాష్ట్రాలు ఉన్న మన దేశంలో అందరూ ఒకే తాటిపై వచ్చి సైనికులకు అండగా నిలబడ్డం మన దేశ సమైక్యతకి, సమగ్రతకి, సార్వభౌమాధికారానికి ఎటువంటి ముప్పు వాటిల్లో ప్రయత్నం చేసినా మనం చూస్తూ ఊరికే ఉండరని, ప్రజలందరూ ఒక తాటిపై వస్తారని ప్రపంచానికి సందేశాన్ని ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అందులో భాగంగా మన అనంతపురం పట్టణంలో ఇంతమంది ఉదయాన్నే ఎవరు ఎటువంటి ప్రయత్నం చేయకుండా స్వచ్ఛందంగా సైనికులకు మద్దతు తెలిపేందుకు ఈ తిరంగా యాత్రలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ.. పహాల్గం ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి మన భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా, దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగ్నమైన త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా మనం ఈరోజు ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈరోజు ఈ కార్యక్రమానికి ఇంత పెద్దఎత్తున స్వచ్ఛందంగా అనంతపురం నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, టీచర్లు, పోలీసులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్ తదితరులు పాల్గొని మన సైనికులకు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామని తెలియజేసారన్నారు.ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారత దేశ త్రివిధ దళాలకు మద్దతుగా తిరంగ యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని, గత నెలలో జరిగినటువంటి పహల్గాం లాంటి సంఘటనలు నిరసనగా ప్రతి దాడి చేస్తూ ఆపరేషన్ సింధుర్ కార్యక్రమం ద్వారా పాకిస్తాన్ కు బుద్ధి చెప్పే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని భారతదేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ కు హెచ్చరిక చేస్తున్నామని, భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని, దేశంపై చూపు పడితే మీకు చూపు ఉండదని, భవిష్యత్తులో ప్రపంచ పటంలో మీ పేరు కూడా లేకుండా చేస్తామని చెప్పారు. పాకిస్తాన్ లో మన భారతదేశ సైన్యం ఉగ్రవాద స్థావరాలను ఉగ్రవాదులను అణిచివేసే కార్యక్రమం చేశారని తెలిపారు. భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడడం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నానని ప్రపంచ దేశాలకు తెలియజేశారన్నారు. భారతదేశ సరిహద్దులో అందరి కోసం రాత్రి, పగలు కష్టపడుతూ వర్షానికి, ఎండలకు లెక్కచేయకుండా వారి కుటుంబాలను, ఊరిని వదిలిపెట్టి భారతదేశం కోసం సైనికులు పోరాటం చేస్తున్నారని, వారికి వందనాలు తెలియజేస్తున్నామన్నారు.తిరంగా యాత్ర అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రౌండ్స్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం చేరుకుని జాతీయ గీతాలాపన చేసి కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డివిఈఓ వెంకటరమణా నాయక్, డీఈఓ ప్రసాద్ బాబు, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వేంకటేశ్వరరావు, డిఎంహెచ్వో ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, ప్రజా ప్రతినిధులు, మాజీ సైనికులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, అన్ని వర్గాల నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, టీచర్లు, పోలీసులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్, తదితరులు పాల్గొన్నారు.

### భారీవర్షాలు వచ్చే వేళ ప్రజలంతా

# అత్యంత అప్రమత్తంగా ఉండాలి.

చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశం ఉంది..

అవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ బయటికి రాకూడదు.. ఇళ్లలోనే ఉండాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం : భారీవర్షాల వేళ ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సూచించారు. కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశం ఉందని, ప్రమాదకరంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగులు, వంకలను ఎవరు దాటి ప్రయాణించరాదన్నారు. వర్షాల వేల ప్రమాదకర రహదారుల్లో కూడా వెళ్లరాదన్నారు. అవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ బయటికి రాకూడన్నారు.భారీ వర్షాల వేళ జిల్లాలోని తడకలేరు, పండమేరు, పెన్నా, హగరి (వేదవతి), చిత్రావతి, కూతలేరు, ఉప్పు వంక, తదితర నదులు, వాగులు, వంకలు, పరివాహక ప్రాంతాల పరిధిలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పరిధిలో మొత్తం 146 ట్యాంకులు ఉండగా, అందులో 2,935 క్యూసెక్కుల కెపాసిటీ కలిగిన నీరు నిలువ ఉంచే అవకాశం ఉందన్నారు. అందులో ఇప్పటికే 20 ట్యాంకులు 100 శాతం నీరు నిల్వ ఉండగా, మరో 20 ట్యాంకులు 75 శాతం నీటితో నిండి ఉన్నాయని, 43 ట్యాంకులు 50 శాతం నీటితో నిండి ఉన్నాయని, మరో 63 ట్యాంకుల్లో 25 శాతం నీరు నిల్వ ఉన్నాయన్నారు. మళ్లీ వర్షాలు వస్తే ఇప్పటికే పూర్తిగా నిండిన 20 ట్యాంకుల పరిధిలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు వస్తే ప్రజలు ఎవరూ బయటికి రాకూడదని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. జిల్లాలోని ఉరవకొండ మండలం బూదిగవి చెరువు మరువ పారుతోందని, శనివారానికి సాధారణ స్థితికి చేరుకుంటున్నారు. భారీ వర్షాలు సమయంలో జిల్లాలో పలు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండరాదని సూచించారు.

### పాడిపంటలతో

# పల్లెలు కళకళలాడాలి.

-నాగరెడ్డిపల్లిలో శ్రీరాముల ఉత్సవాల్లో

భాగంగా జరిగే ఎద్దుల పోటీలను వీక్షించిన మంత్రి.

-మహిళల ఆర్థిక స్వావలంబనకే ప్రభుత్వ కట్టుబడి ఉంది.

-సంక్షేమం, సాంకేతికత కలబోతే ఎన్డీఏ కూటమి పాలన లక్షణం

- ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్.

-నైపుణ్య అభివృద్ధి కేంద్రాలతో గ్రామీణ మహిళల అభివృద్ధికి బీజం

- ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్.



ముదిగుబ్బ : ముదిగుబ్బ మండలంలోని నాగరెడ్డిపల్లి గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించిన శ్రీ రాముల గ్రామ ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఎద్దుల పోటీలకు జెండా ఊపి అధికారికంగా ప్రారంభించి, ఉత్సాహంగా వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...... పాడిపంటలతో పల్లెలు కళకళలాడాలని ఆకాంక్షిస్తూ జరుపుకునే మొలకల పున్నమి పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ ఎద్దుల పోటీలు మన గ్రామీణ జీవన శైలిని, సాంప్రదాయాలను అద్భుతంగా ప్రతిబింబిస్తున్నాయి. ఈవిధమైన కార్యక్రమాలు గ్రామస్తుల్లో సాంస్కృతిక ఉత్సాహాన్ని పెంపొందించడమే కాకుండా, మన భవిష్యత తరాలకు విలువలను చాటి చెప్పే గొప్ప వేదికలుగా నిలుస్తున్నాయి అని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన పందెం ఎద్దులు పోటీలో తమ శక్తి సామర్థ్యాన్ని ప్రదర్శించాయి. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను ఆనందంగా ఆస్వాదించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి కి తమ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ ముదిగుబ్బ జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. యువతీ యువకులు కళలకు ప్రాధాన్యత ఇస్తూ స్వయం ఉపాధిని పొందేలా చర్యలు తీసుకుంటున్నాం. ముదిగుబ్బ మండలానికి 500 టైలరింగ్ మిషన్లు మంజూరు చేయడం జరిగింది. ధర్మవరం నియోజకవర్గం మొత్తానికి 6 శిక్షణా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి అని వివరించారు. టైలరింగ్, డిజైనింగ్ వంటి నైపుణ్యాల ద్వారా మహిళలు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన్ మంత్రి ముద్రా యోజన ద్వారా ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా ?33 లక్షల కోట్ల రుణాలు 53 కోట్ల లబ్ధిదారులకు అందగా, వీరిలో 95% మహిళలు ఉండటం గర్వకారణమని అన్నారు. ఈ రుణాల ఆధారంగా మహిళలు చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు. అలాగే లక్షపతి దీదీ, డ్రోన్ దీదీ వంటి పథకాల ద్వారా మహిళలు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఆదాయాన్ని పెంచుకుంటున్నారని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని, ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సేవలలో సమగ్రత, అభివృద్ధిలో సమానత్వం మా లక్ష్యం అని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ ఎమ్మార్వో నారాయణస్వామి, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, ఎంపీటీసీ మంజు, ముదిగుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి, నైపుణ్య సిబ్బంది అధికారులు, బిజెపి మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ నాయుడు, టిడిపి మండల కన్వీనర్ ప్రభాకర్ చౌదరి, గడ్డం ఓబిరెడ్డి, కొట్లో బాబీ, బిజెపి మహిళా నాయకురాలు కంచెం లీలావతి, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీపీ తగ్గించుకుందాం!

ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు పది లక్షల మరణాలకు అధిక రక్తపోటే ప్రధాన కారణమవుతోంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ విషాదాన్ని నియంత్రించడం సాధ్యమే. దీనిపై అందరికీ అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 17న అధిక రక్తపోటుపై అవగాహన దినోత్సవం నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు పది లక్షల మరణాలకు అధిక రక్తపోటే ప్రధాన కారణమవుతోంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ విషాదాన్ని నియంత్రించడం సాధ్యమే. దీనిపై అందరికీ అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 17న అధిక రక్తపోటుపై అవగాహన దినోత్సవం నిర్వహిస్తోంది. 'మీ రక్తపోటును కచ్చితంగా కొలవండి, నియంత్రించండి, ఎక్కువకాలం జీవించండి' అంటూ ఆ సంస్థ పిలుపిస్తోంది. అసాంక్రమిక వ్యాధులు విజృంభిస్తుండటం వల్ల చాలామంది శాశ్వత వైకల్యానికీ, అకాల మరణానికీ గురవుతున్నారు. చాపకింద నీరులా ప్రపంచాన్ని చుట్టుముడుతున్న ఈ సమస్య యావత్ మానవాళికి పెను సవాలు విసురుతోంది. ఒకప్పుడు అతిసార, నిమోనియా వంటి రుగ్మతలే ఎక్కువ. వాటిపై విజయం సాధించేలోపే అసాంక్రమిక వ్యాధులు విపత్తులా ముంచుకొచ్చాయి. 2030 నాటికల్లా హృద్రోగాలు, క్యాన్సర్లు, మధుమేహం, అధిక రక్తపోటు, శ్వాసకోశ సమస్యల వల్ల కలిగే మరణాలను మూడో వంతుకు తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్వో) నిర్దేశించింది. పొగాకు వినియోగాన్ని 30శాతం, మద్యపానాన్ని 20శాతం, ఉప్పు వాడకాన్ని 10శాతం మేర తగ్గించాలంటూ ప్రభుత్వాలకు సూచిస్తోంది. ప్రజలంతా వ్యాయామం, శారీరక శ్రమను అలవాటు చేసుకోవాలనీ హితవు పలుకుతోంది. ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహించడంతో పాటు అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయ సమస్యలను 25శాతం మేర తగ్గించే చర్యలు చేపట్టాలని డబ్ల్యూహెచ్వో పదేపదే చెబుతోంది. అందుకు అవసరమయ్యే ప్రాథమిక పరికరాలను, జనరిక్ మందులను ఉచితంగా లేదా సరసమైన ధరలకు అందరికీ అందుబాటులో ఉంచాలని సభ్యదేశాలకు దిశా నిర్దేశం చేస్తోంది.

కొందరిలోనే నియంత్రణ

ప్రపంచంలో ఏటా లక్షల మందిని పొట్టనపెట్టుకుంటున్న అధిక రక్తపోటు- ఎన్నో యుద్ధాలకన్నా ప్రమాదకరమైనది. గత మూడు దశాబ్దాలలో హైబీపీ బాధితుల సంఖ్య 65కోట్ల నుంచి 130 కోట్లకు పెరిగింది. జీవనశైలి గాడి తప్పడం, జీవక్రియలు సరిగా లేకపోవడం, ప్రవర్తనా లోపాలు,

# స్వచ్ఛత అనేది వ్యక్తిగత బాధ్యత కాదు.... సామాజిక బాధ్యత.

-స్వచ్ఛాంధ్ర సాధన ప్రతి పౌరుడి బాధ్యత

-స్వచ్ఛధర్మవరం లక్ష్యంగా ముందుకు సాగాలి.

-ప్రతి మూడవ శనివారాన్ని స్వచ్ఛ శనివారం గా పాటిద్దాం -

ప్రతి ఇంటికీ శుద్ధమైన నీరు ప్రభుత్వం సంకల్పబద్ధత.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.





బత్తలపల్లి : రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటూ అనారోగ్యాలకి దూరంగా ఉండడానికి ప్రవేశపెట్టిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర సాధన ప్రతి పౌరుడి బాధ్యత అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గ్రామ ప్రజలతో కలిసి పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి చుట్టుపక్కల శుభ్రతకు బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పచ్చదనం పెంపు, ప్లాస్టిక్ నిర్మూలన మరియు మురుగు కాలువల శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి నెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ శనివారం గా రాష్ట్ర ప్రభుత్వం పాటిస్తోందని, ఈ కార్యక్రమం కింద చెత్తాచెదారాన్ని తొలగించడం, మురుగు కాలువల్లో పూడికతీయడం, మొక్కల నాటింపు వంటి కార్యాచరణలు చేపట్టబడుతున్నాయని చెప్పారు. అధికార యంత్రాంగంతోపాటు ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు. స్వచ్ఛత అనేది వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు %-% అది సామాజిక బాధ్యత కూడా అని మంత్రి చెప్పారు. ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపేలా స్వచ్ఛ ధర్మవరం గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం బత్తలపల్లి మండలకేంద్రంలో ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ , బత్తలపల్లి వెటర్నరీ హాస్పిటల్ ప్రాంగణంలో జడ్పీ నిధుల ద్వారా నిర్మించిన పైపుల ద్వారా తాగునీటి సరఫరా పథకాన్ని ప్రారంభించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...... మండలకేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే కొత్తగా 15 బోర్లను డ్రిల్లింగ్ చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చామని, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే శుభ్రమైన నీరు అత్యంత అవసరమని, అందుకే గ్రామీణ ప్రాంతాలలో రక్షిత మంచినీటి పథకాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ఎంపీడీవో నరసింహనాయుడు, ఎమ్మార్వో స్వర్ణలత, జడ్పిటిసి కోటి సుధా, కోటి బాబు, బిజెపి మండల అధ్యక్షులు భాస్కరా, ఆకులేటి వీరనారప్ప, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం....

# సైనికులకు మద్దతుగా భారత్ మాతాకీ జై.

-భారత సైనికుల ధైర్యమే మన గర్వం.

-పరిశుభ్ర ధర్మవరం వైపు పటిష్ఠ అడుగులు.

-మంత్రి సత్య కుమార్ యాదవ్ నేతృత్వంలో ధర్మవరం పట్టణ అభివృద్ధికి నూతన ఊపిరి.




ధర్మవరం రూరల్, : ధర్మవరం శాసనసభ సభ్యులు, రాష్ట్ర వైద్య విద్యా, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పట్టణ అభివృద్ధికి వినూత్న చర్యలు చేపట్టారు. శనివారం పట్టణంలోని 27వ మరియు 28వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలతో కలిసి మంత్రి బహుళ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....., పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల మౌలిక అవసరాలను తీర్చడంలో ఏ దశలోనూ రాజీ పడబోమని స్పష్టం చేశారు. 27వ, 28వ వార్డుల అభివృద్ధికి రూ.3 కోట్ల వ్యయంతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణాన్ని చేపట్టనున్నట్టు తెలిపారు. అలాగే పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచేందుకు రూ.2.4 కోట్ల విలువైన 39 చెత్త సేకరణ వ్యాన్లు, 12 ట్రాక్టర్లు మరియు మెటీరియల్ రికవరీ సెంటర్ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ 2.0 ప్రాజెక్టు కింద రూ.29 కోట్లతో నీటి సరఫరా పథకానికి శ్రీకారం చుట్టినట్టు వెల్లడించారు. రైల్వే శాఖ అనుమతుల అనంతరం పనులు వేగంగా ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. విద్యుత్ పోల్స్ మరియు వీధిదీపాల కొరతపై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం మంత్రి ఇందిరమ్మ కాలనీలో రూ.3.35 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్లు, కాలువలు, ప్రభుత్వ స్థలాలకు కంచె నిర్మాణాల పనులకు భూమిపూజ నిర్వహించారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను చాటుతూ ఎర్రగుంట్లలో మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈరోజు నాటే మొక్కలు రేపటి తరం ఆరోగ్య భవిష్యత్తుకు బాట వేస్తాయి, అని ఆయన తెలిపారు. అలాగే గాంధీనగర్లో నిర్వహించిన బటర్ఫ్లై ఫోటో షూట్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణంపై అవగాహన పెంపొందించేందుకు ఈ సృజనాత్మక కార్యక్రమాలు యువతను ఆకర్షిస్తున్నాయి. దేశ రక్షణలో భారత సైనికుల ధైర్యం, సమర్పణను ప్రశంసించిన మంత్రి సరిహద్దుల్ని కాపాడుతూ ప్రాణత్యాగం చేసే సైనికులు ప్రతి భారతీయుని గర్వకారణం. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై దేశం గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. భారత ప్రజలు 'భారత్ మాతాకీ జై' అంటూ సైనికులకు మద్దతుగా నిలవాలి, అంటూ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ అన్ని కార్యక్రమాల ద్వారా ధర్మవరం పట్టణ అభివృద్ధిలో మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నాయకత్వం కీలక పాత్ర పోషిస్తోందని ప్రజలు అభినందిస్తున్నారు. అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణకు సమపాళ్లలో ప్రాధాన్యం ఇస్తున్న మంత్రి దృష్టికోణం ధర్మవరం భవిష్యత్తుకు మార్గదర్శకమవుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్డీవో మహేష్, 27వ వార్డు కౌన్సిలర్ డోలా ఓబులమ్మ, బిజెపి పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు తెలుగుదేశం నాయకులు కమతం కాటమయ్య, అంబటి సతీష్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, పోతుకుంట రాజు, మైనార్టీ నాయకుల నబి రసూల్, కృష్ణాపురం జమీర్, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, చంద్రమౌళి, కుంచూపు నారప్ప, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, మహిళా కార్యకర్తలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 65 ఏళ్ల తర్వాత 3గ్రామాలకు పండుగొచ్చింది..

# ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

శ్రీ నసనకోట దుర్గమాంబకు

వైభవంగా బోనాల సమర్పణ

మూడు గ్రామాల నుంచి

బోనాలతో కదిలిన మహిళలు

ఎటు చూసినా ఆధ్యాత్మిక వాతావరణం

4వ రోజు కూడా జాతర

మహోత్సవంలో పాల్గొన్న పరిటాల కుటుంబం



రాప్తాడు : 65 ఏళ్ల తర్వాత శ్రీ దుర్గమాంబ జాతరతో 3గ్రామాలకు పండుగ వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండలంలోని నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాల్లో నాల్గవ రోజు బోనాల సమర్పణ వైభవంగా సాగింది. మూడు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో అమ్మవారి క్షేత్రం ఒక జనసంద్రన్ని తలపించింది. నసనకోట, గంగంపల్లి, వెంకటాపురం గ్రామాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తమ ఇంటి నుంచి బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వచ్చారు. మూడు గ్రామాల ప్రజలు ఒకచోట కలవడంతో ఒక సందడి వాతావరణం కనిపించింది. ఎంతో భక్తి శ్రద్ధలతో మహిళలు దుర్గమాంబను



కొలుస్తూ బోనాలు సమర్పించారు. నాల్గవ రోజు కార్యక్రమాల్లో కూడా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ఆమె కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. పరిటాల కుటుంబం నుంచి ఎమ్మెల్యే సునీత కుమార్తె స్నేహలత అమ్మవారికి బోనం సమర్పించారు. అంతకుముందు ఉదయం జాతర మహోత్సవంలో భాగంగా అభయాంజనేయస్వామి విగ్రహానికి 108 విశేష ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. కలశాలతో విశేష అభిషేకం, పంచామృత అభిషేకం, పంచ సూక్తాది అభిషేకం, సహస్ర క్షిత్ర ఘటాభిషేకం, శతసిద్ర అభిషేకం, గో శృంగార అభిషేకంతో పాటు పూర్ణహారతి కార్యక్రమాలు అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. రేపటి రోజు జరిగే కార్యక్రమంతో జాతర మహోత్సవం ముగియనుంది. ఈ కార్యక్రమం తలపెట్టినట్లు చెప్పారు. 5రోజులపాటు జరుగుతున్న ఈ ఉత్సవాలకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. రేపటితో ఈ జాతర మహోత్సవం ముగుస్తుందని ఆమె అన్నారు. నసనకోట నుంచి ముత్యాలమ్మ, దుర్గమ్మ, వెంకటాపురం నుంచి ఎల్లమ్మ, గంగంపల్లి నుంచి గంగమ్మ, హరియనచెరువు నుంచి పోతరాజులు ఇలా ఐదు మంది దేవతలకు ఇక్కడ విశేష పూజలు జరిగాయన్నారు. 80 ఏళ్ల క్రితం నాటి శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్టను కూడా చేసినట్లు వివరించారు. ఐదు గ్రామాల ప్రజలు తమ ఆడపడుచులను బంధువులను ఇంటికి పిలిచి ఘనంగా ఈ జాతర మహోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. దుర్గమ్మ క్షేత్రానికి అన్ని సౌకర్యాలు ఉండాలన్న ఉద్దేశంతో ఇక్కడ కోటి 30 లక్షల



సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ దాదాపు ఆరు దశాబ్దాల క్రితం ఇక్కడ జాతర మహోత్సవం జరిగినట్లు గ్రామ పెద్దలు చెబుతుంటారన్నారు. అయితే చాలామంది ఆ జాతరను చూడలేదన్నారు. అందుకే తాను ఎమ్మెల్యే అయ్యాక జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలన్న ఉద్దేశంతో ఈ రూపాయలతో అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్లు పరిటాల సునీత వివరించారు. రేపటి రోజు జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ హరిహర రాయలు, బుక్కరాయల కాలంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోందన్నారు. ఇక్కడ శాసనాల ద్వారా ఈ ప్రాంత చరిత్రను వివరించారన్నారు. 65 ఏళ్లుగా జాతర జరగకపోవడంతో రెండు తరాల ప్రజలకు ఈ ఆలయ విశిష్టత తెలియకుండా పోయిందన్నారు. 1278లో ఈ ఆలయాన్ని నిర్మించారంటే ఇక్కడ





దుర్గమ్మ అమ్మవారిని అంతకు మునుపే ప్రతిష్ట జరిగి ఉంటుందన్నారు. ఇక్కడ ఈ ప్రాంత ప్రజలతో పాటు బయట ప్రపంచానికి ఈ ఆలయ విశిష్ట తెలిపే విధంగా జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు....

# రోజూ ఒక కప్పు "బ్లాక్ కాఫీ" - బాడీలో ఏం జరుగుతుందో తెలుసా?

**బ్లాక్ కాఫీతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు - శరీర పనితీరును మెరుగుపరుస్తుందంటున్న నిపుణులు**



ఉదయం ఒక కప్పు కాఫీతో రోజుని ప్రారంభించే అలవాటు చాలా మందికి ఉంటుంది. కనీసం రోజుకు రెండు సార్లు కాఫీ తాగడం వల్ల ఆరోగ్యానికి మంచిదని పలు అధ్యయనాలు సైతం వెల్లడించాయి. ఈ మధ్య కాలంలో బ్లాక్ కాఫీ ట్రెండింగ్?లో ఉంది. బ్లాక్ కాఫీ కేవలం మంచి సువాసన, రుచి కలిగి ఉంటుందని అనుకుంటే పొరపాటే! ఎందుకంటే బ్లాక్ కాఫీ కేవలం మిమ్మల్ని ఆకర్షించేందుకు మాత్రమే కాదు. క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటిస్ లాంటి వ్యాధులు దరి చేరవంటున్నారు నిపుణులు. రోజూ ఉదయాన్నే బ్లాక్ కాఫీని మిస్ అవకుండా తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చుట. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

బ్లాక్ కాఫీ

శారీరక పనితీరును మెరుగుపరుస్తుంది : బ్లాక్ కాఫీ శారీరక పనితీరును మెరుగుపరుస్తుంది. ఇందులోని కెఫిన్ స్థాయి నాడీ వ్యవస్థను ప్రేరేపించడంతో పాటు కాలేయంలో కొవ్వు ముప్పును తగ్గిస్తుందని నిపుణులు పేర్కొన్నారు. తీవ్రమైన వ్యాయామం సమయంలో ఎక్కువ సేపు శక్తిని అందించడానికి సహాయపడుతుందట. వ్యాయామానికి ముందు బ్లాక్ కాఫీని తాగడం వల్ల శరీర పనితీరు 11-12 శాతం పెరుగుతుందని పలు



పరిశోధనల్లో తేలింది.

మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది

మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది

మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది : బ్లాక్ కాఫీలోని కెఫిన్ మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. కెఫిన్ మెదడులో సెరోటోనిన్, డోపమైన్ వంటి న్యూరోట్రాన్స్మిటర్ల స్థాయిలను పెంచడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుందని చెబుతున్నారు. అంతే కాకుండా బ్లాక్ కాఫీని రెగ్యులర్?గా తాగడం వల్ల డిప్రెషన్ ప్రమాదం తగ్గి, రోజంతా ఉల్లాసంగా, ఆనందంగా ఉంటారని పేర్కొన్నారు.

టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది

టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది

టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది : బ్లాక్ కాఫీని క్రమం తప్పకుండా తాగడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని పేర్కొంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, క్లోరోజెనిక్ యాసిడ్? రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటు ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతాయని వెల్లడించింది.

బరువు తగ్గడంలో సహాయపడుతుంది

బరువు తగ్గడంలో సహాయపడుతుంది

బరువు తగ్గడంలో సహాయపడుతుంది : బ్లాక్ కాఫీ బరువు తగ్గడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి జీవక్రియ రేటును పెంచడంతో పాటు ఆకలిని తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు. బ్లాక్ కాఫీ వల్ల మెదడు చురుకుగా ఉండటంతో పాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ అనేవి బరువును తగ్గిస్తాయి. రోజుకు కనీసం 80 మి.గ్రా నుంచి 100 మి.గ్రా బ్లాక్ కాఫీని తీసుకోవడం అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కానీ, అంతకు మించి తీసుకుంటే అనారోగ్య సమస్యలు



వస్తాయి. - శ్రావ్య, డైటీషియన్ జ్ఞాపకశక్తి, అభిజ్ఞా పనితీరును మెరుగు పరుస్తుంది : బ్లాక్ కాఫీలో కెఫిన్ మెదడు చురుగ్గా ఉండేలా చేసి జ్ఞాపకశక్తిని పెంచడంలో సహాయ పడుతుందని నిపుణులు అంటున్నారు. వయస్సు పెరిగే కొద్ది చిత్తవైకల్యం, అల్జీమర్స్, పార్కిన్సన్స్ వ్యాధులు లాంటి జ్ఞాపక శక్తి లోపాలు లాంటి సమస్యలకు చెక్ పెట్టొచ్చనని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాకుండా బ్లాక్ కాఫీ నాడీ వ్యవస్థ ఉద్దీపన ప్రభావం అనేది ఏకాగ్రతను పెంచుతుంది, దృష్టిని మెరుగుపరుస్తుంది, స్వల్పకాలిక జ్ఞాపకశక్తిని బలోపేతం చేస్తుందని తెలిపారు. దీని వల్ల మెదడు చురుగ్గా పనిచేయడంతో పాటు సమస్యల్ని పరిష్కరించే చురుకుదనం, నైపుణ్యం అలవడతుందని వివరిస్తున్నారు. వృద్ధులలో బ్లాక్ కాఫీ వినియోగం అనేది అభిజ్ఞా పరీక్షలలో మెరుగైన పనితీరు ప్రదర్శించాయని పేర్కొంది.

# గుండెపోటు" ముందుగానే ఇలా హెచ్చరిస్తుందట

**గుండెపోటు రావడానికి ముందు శరీరంలో పలు లక్షణాలు - ముందస్తుగానే అలర్ట్ కావాలంటున్న నిపుణులు**




అందరితో గలగలా మాట్లాడుతూ, సరదాగా నవ్వుతూ, సంతోషంగా పనిచేసుకుంటూ ఉన్నట్టుండి చాలా మంది కుప్పకూలిపోతున్నారు. ముఖ్యంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు ఇలా అర్ధాంతరంగా చనిపోవడానికి ప్రధాన కారణం గుండెపోటు అని అనేక అధ్యయనాలు పేర్కొన్నాయి. అయితే గుండెపోటు లక్షణాలను ముందుగానే గుర్తించడం వల్ల మరణం నుంచి తప్పించుకోవచ్చని అంటున్నారు నిపుణులు. గుండెపోటును సూచించే హెచ్చరిక సంకేతాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!

## గుండె

గుండెపోటు తీవ్రమైన ఛాతీ నొప్పితో ముడిపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగని అందరికీ ఒకే లక్షణాలు ఉండవని, వ్యక్తిని బట్టి మారుతూ ఉంటాయని అంటున్నారు. వీటిని గమనించకుండా యువకులు సడన్ కార్డియాక్ అరెస్ట్ వల్ల మరణిస్తున్నారని నివేదికలు తెలియజేస్తున్నాయి. చాలామందిలో గుండెపోటు అనేది సడన్?గా రాదని, కొన్ని హెచ్చరిక సంకేతాలతో సూక్ష్మంగా ప్రారంభమై కాలక్రమేణా తీవ్రం అవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. వీటిని ముందుగా గుర్తించడం వల్ల వెంటనే వైద్య సహాయం తీసుకోని మరణం నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు.

## వికారం



వికారం : కొన్ని అనారోగ్య కారణాల వల్ల వికారంగా అనిపించవచ్చు, కానీ గుండెపోటు ప్రారంభ సంకేతాల్లో ఇది ఒకటని నిపుణులు చెబుతున్నారు. ఛాతీ నొప్పి : గుండెపోటు అత్యంత సాధారణ లక్షణం ఛాతీలో నొప్పి లేదా అసౌకర్యంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఛాతీ మధ్యలో లేదా ఎడమ వైపున ఒత్తిడి, బిగుతుగా లేదా మండుతున్నట్లు అనిపించవచ్చు, ఛాతీలో ఈ రకమైన అసౌకర్యం అనేది కొన్ని నిమిషాల కంటే ఎక్కువ సేపు ఉండవచ్చునని వెల్లడించింది. శ్వాస ఆడకపోవడం : గుండెపోటు లక్షణాల్లో శ్వాస ఆడకపోవడం ఒకటని పేర్కొంది. విశ్రాంతి సమయంలో లేదా తక్కువ శారీరక శ్రమతో ఊపిరి ఆడకపోవడం అనేది అంతర్లీన గుండె సమస్యను సూచిస్తుందని తెలిపారు. కొంతమందికి ఛాతీ లేదా గొంతులో బిగుతుగా అనిపించడం వల్లన కూడా సరిగ్గా శ్వాస తీసుకోవడం కష్టమవుతుందని, ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు.

## చెమటలు పట్టడం

చెమటలు పట్టడం : హార్ట్ ఎటాక్ లక్షణాల్లో చెమట కూడా ఒకటి. ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండా విపరీతమైన చెమట, చర్మంపై తడి అనుభూతి కూడా గుండెపోటు ప్రారంభ సంకేతమని నిపుణులు తెలియజేస్తున్నారు.

## అలసట

అలసట, బలహీనత : స్పష్టమైన కారణం లేకుండా అకస్మాత్తుగా తీవ్రమైన బలహీనత అనేది గుండెపోటుకు ముందస్తు హెచ్చరిక అని నిపుణులు పేర్కొన్నారు. కానీ చాలామంది దీన్ని సాధారణ అలసటగా అనుకుంటారు, కానీ వివరించలేని అలసట అనేది రాబోయే గుండెపోటుకు హెచ్చరిక సంకేతం కావచ్చునని తెలిపారు. విభిన్న లక్షణాలు : పురుషుల మాదిరిగానే మహిళల్లో గుండెపోటుకు గురయ్యే అత్యంత సాధారణ లక్షణం ఛాతీనొప్పి లేదా అసౌకర్యమని నిపుణులు చెబుతున్నారు. కానీ, మహిళల్లో వికారం, వాంతులు, ఆందోళన, శ్వాస ఆడకపోవడం, కడుపు నొప్పి, అసాధారణ అలసట, బలహీనత వంటి విలక్షణమైన లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంది. అంతే కాకుండా డయాబెటిస్? ఉన్నవారు, వృద్ధుల్లో అజీర్ణం, బలహీనత లేదా తేలికపాటి ఛాతీ అసౌకర్యం వంటి తేలికపాటి లక్షణాలు ఉండవచ్చనని తెలిపారు. ఇలాంటి సమస్యలను ముందుగా గుర్తించి వెంటనే వైద్య సహాయం తీసుకోవడం వల్ల గుండె తీవ్రమైన సమస్యలు లేదా మరణ ప్రమాదాలను అంత తక్కువగా ఉంటాయని సలహా ఇస్తున్నారు. నివారణ మార్గాలు : గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ఉత్తమ మార్గం అని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే క్రమం తప్పకుండా వ్యాయామం, ఒత్తిడి నిర్వహణ, రక్తపోటు, కొలెస్ట్రాల్, డయాబెటిస్ లాంటి సమస్యలను అదుపులో ఉంచుకోవడం వల్ల గుండెపోటు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. గుండె జబ్బుల కుటుంబ చరిత్ర గలవారు కనీసం సంవత్సరానికి ఒకసారైన కార్డియాలజిస్ట్?ను సంప్రదించడం మంచిదని నిపుణులు సలహా ఇస్తున్నారు. గుండెపోటుకు సంబంధించి ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# రోజూ 'యాలకులు' తింటున్నారా? - మీ శరీరంలో జరిగే మార్పులేంటో తెలుసా?

-వంటింట్లో ఉండే యాలకులతో కూరలకు రుచి మాత్రమే కాదు - ఈ ప్రయోజనాలు లభిస్తాయని నిపుణుల వెల్లడి!



సుగంధ ద్రవ్యాల్లో ఒకటైన యాలకులను టీ, స్వీట్స్?, కూరల్లో సువాసన, రుచి కోసం ఉపయోగిస్తాం. వీటిని వేయడం వల్ల వంటలు చాలా టేస్టీగా వస్తాయి. అయితే ఇవి కేవలం రుచిని అందిచడమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. వీటిలో ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, ముఖ్యంగా ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ లక్షణాలు ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయని అంటున్నారు. ఇదిలా ఉంటే వీటిని కేవలం వంటల్లో ఉపయోగించడమే కాకుండా, కొద్దిమంది ప్రతిరోజూ నేరుగా తింటుంటారు. ఇలా ప్రతిరోజూ యాలకులు తినడం వల్ల శరీరంలో కరిగే మార్పులు ఏంటో మీకు తెలుసా? అయితే ఈ స్టోరీపై ఓ లుక్కేయండి. శ్వాసకోశ సమస్యలను : యాలకుల్లో ఉన్న యాంటీ ఇన్?ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులను తగ్గించడంలో ఎఫెక్టివ్?గా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఇందులో ఉండే ఎక్స్‌పెక్టొరెంట్ లక్షణాలు శ్లేష్మం (కఫం) చిక్కదనాన్ని తగ్గించి, దానిని సులభంగా బయటకు పంపించడానికి సహాయపడతాయని, ముఖ్యంగా దగ్గు, జలుబు లేదా బ్రోంకైటిస్ వంటి పరిస్థితులలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని అంటున్నారు. నోటి ఆరోగ్యం : యాలకులలో ఉండే యాంటీమైక్రోబయల్ లక్షణాలు నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. మరీ ముఖ్యంగా ఇందులో ఉండే సినోల్ అనే పదార్థం నోటి దుర్వాసన, ఇతర ఇన్ఫెక్షన్లను ఉత్పత్తి చేసే బాక్టీరియాతో పోరాడుతుందని అధ్యయనంలో పేర్కొంది. అలాగే చిగుళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని వివరిస్తున్నారు. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది : రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల జీర్ణ ఎంజైమ్?ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా జీర్ణక్రియను మెరుగుపరిచి ఉబ్బరం, గ్యాస్? సమస్యలు తగ్గిస్తాయని తెలుపుతున్నారు. అలాగే వాంతులు, అజీర్ణం, కడుపునొప్పిని తగ్గించడంలో కూడా యాలకులు ప్రయోజనకరంగా ఉంటాయని వివరిస్తున్నారు. క్యాన్సర్?ను తగ్గించడంలో: క్యాన్సర్?ను నివారించడంలో కూడా యాలకులు సమర్థవంతంగా పనిచేస్తాయని నిపుణులు అంటున్నారు. యాలకులలో ఉన్న యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని ఓ అధ్యయనంలో పేర్కొంది. రక్తపోటును తగ్గిస్తుంది: యాలకులలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటు స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. అలాగే ఇందులోని పోషకాలు మూత్రవిసర్జనను పెంచడం ద్వారా శరీరంలోని అదనపు నీటిని తొలగించి రక్తపోటును తగ్గిస్తుందని వివరిస్తున్నారు. నిద్రను ప్రోత్సహిస్తుంది : యాలకులు ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలను తగ్గించడంతో పాటు మంచి నిద్రను ప్రోత్సహిస్తాయని నిపుణులు చెబుతున్నారు. షుగర్ లెవల్స్ : డయాబెటిస్?తో బాధపడుతున్న వారికి యాలకులు మంచి ప్రయోజనాలను అందిస్తాయని నిపుణులు అంటున్నారు. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ లక్షణాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని, పేర్కొంది. అలాగే వీటిని



తినడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుందని అంటున్నారు. క్రమం తప్పకుండా యాలకులు తినడం వల్ల డయాబెటిస్ ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుందని సూచిస్తున్నారు. గుండె ఆరోగ్యాన్ని: యాలకులు రక్తపోటును తగ్గించడమే కాకుండా, కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా నియంత్రించడంలో సహాయపడతాయని, తద్వారా గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని నిపుణులు వివరిస్తున్నారు. అలాగే యాలకులు ఆకలిని నియంత్రించడంలో ఉపయోగపడతాయని, బరువు తగ్గాలనుకునే వారికి వీటిని తీసుకోవడం వల్ల మేలు జరుగుతుందని అంటున్నారు. చర్మ ఆరోగ్యానికి : యాలకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగానే కాకుండా, సౌందర్యపరంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల ఫ్రీరాడికల్స్?తో పోరాడి వృద్ధాప్యఛాయలు తగ్గిస్తుందని, అలాగే అనేక చర్మ సమస్యల నుంచి రక్షిస్తాయని వివరిస్తున్నారు. ఇవి రక్తప్రసరణను మెరుగయ్యేలా చేయడంతో పాటు చర్మకణాలకు న్యూట్రియంట్లు, ఆక్సిజన్ సరఫరాకు దోహదం చేస్తాయని పేర్కొంటున్నారు. ఇందులో ఉన్న విటమిన్లు, ఫైటో న్యూట్రియంట్లు, ఎసెన్షియల్ ఆయిల్స్ అనేవి జుట్టుని, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయని వివరిస్తున్నారు. ఎన్ని తీసుకుంటే మేలు: అయితే మంచివి కదా అని యాలకులను ఎక్కువ పరిమాణంలో తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. మంచి క్వాలిటీని కలిగిన వాటిని రోజుకు రెండు లేదా మూడు తీసుకోవడం మంచిదంటున్నారు. యాలకులకు సంబంధించిన ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# గోళ్లు విరిగిపోతున్నాయా? జుత్తు రాలుతోందా!"

రక్తంలో ఐరన్ లోపంలో అనారోగ్య సమస్యలు - రోజు వారీ ఆహారంలోనే పరిష్కార మార్గాలు

శరీరంలో రక్తం కీలక పాత్ర పోషిస్తుంది. రక్తంలో ఏ చిన్న సమస్యలు వచ్చినా కూడా అది పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. శరీరంలో తగినంత రక్తం లేకపోతే ఎనీమియా బారిన పడతారు. ఇందుకు ప్రధాన కారణం విటమిన్ లోపం, ఐరన్ లేకపోవడమే అని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో ఐరన్ లోపం వల్ల చెమటలు పట్టడం, అలసిపోవడం, కళ్లు తిరగడం ఇలాంటి లక్షణాలు అన్ని కూడా ఐరన్ లోపం వల్ల వచ్చే సమస్యలు. శరీరంలో ఎర్ర రక్తకణాలు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ఐరన్ లోపం ఏర్పడుతుందని, దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే కొన్ని ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మరి అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం! ఫ్రూట్స్ : శరీరంలో ఐరన్ కంటెంట్ పెంచడానికి, రక్తహీనత లోపాన్ని నివారించడానికి అత్యంత సులభమైన, రుచికరమైన మార్గాల్లో ఫ్రూట్స్ ఒకటి. మల్బరీలు, ఆలివ్?ల్లో అధికంగా ఐరన్ కంటెంట్?ను కలిగి ఉంటాయని నిపుణులు అంటున్నారు. అంతే కాకుండా దానిమ్మ, సపోటా, సీతాఫలం, పుచ్చకాయ వంటి ఫ్రూట్స్ ఐరన్ అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

పాలకూరజి

ఆకుకూరలు : వీటిల్లో శరీరానికి అవసరమయ్యే అనేక గుణాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. క్రమం తప్పకుండా ఆకుకూరలు తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ పెరుగుతుందని చెబుతున్నారు. బచలకూర, కొలార్డ్ గ్రీన్స్, పాలకూర లాంటి ఆకుకూరలను క్రమం తప్పకుండా తినాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పాలకూరలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఐరన్ లోపం వల్ల వచ్చే రక్తహీనత, అలసట లాంటి సమస్యలను నివారించవచ్చునని పేర్కొంది.

చిక్కుళ్ళు : ప్రోటీన్ కోసం ఆరోగ్యకరమైన శాఖాహార ఎంపికలో చిక్కుళ్లు ఒకటి. వీటిలో ఐరన్ పుష్కలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కాయధాన్యాలు, బఠానీలు, సోయాబీన్స్ లాంటివి క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్ స్థాయి పెరుగుతుందని సూచిస్తున్నారు.

బీట్?రూట్

బీట్?రూట్ : చూడ్డానికే ఎర్రగా కనిపించే బీట్?రూట్?లో ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయంటున్నారు నిపుణులు. కానీ తినడానికి చాలా మందికి అంతగా ఇష్టం ఉండదు. బీట్?రూట్ క్రమం తప్పకుండా తినడం వల్ల శరీరంలో ఎర్ర రక్తకణాల సంఖ్య పెరుగుతుందని నిపుణులు వివరిస్తున్నారు. అంతేకాకుండా వీటిలో ఐరన్ పుష్కలంగా ఉంటుందని తెలిపారు. రోజూ ఒక గ్లాసు బీట్?రూట్ జ్యూస్ తాగడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలో గణనీయమైన పెరుగుదల ఉందని జర్నల్ అధ్యయనంలో పేర్కొంది.

రెడ్?మీట్

రెడ్?మీట్ : రక్తహీనతను నివారించడంలో రెడ్?మీట్ సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఇందులో హీమ్ ఐరన్ అధికంగా ఉండటం వల్ల దీన్ని శరీరం సులభంగా గ్రహిస్తుందని తెలిపారు. ఇందులో ఉన్న ప్రోటీన్ అనేది ఎర్ర రక్త కణాల నిర్మాణానికి, రక్తహీనత నివారణకు దోహదపడుతుందని వివరించారు.

గుమ్మడికాయ గింజలు

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com